కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
ఆదివారం 22, సెప్టెంబర్ 2024 16 పేజీలు

## ఆర్వోబీ నిర్మాణాల్లో వేగం పెంచేలా చర్యలు చేపట్టండి

### కొత్త ఆర్వోబీలు మంజూరు చేయండి

### రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని కోరిన ఎంపి అర్వింద్

### అతికొద్ది రోజుల్లో కాజీపేట్ - దాదర్ రైలు ప్రారంభం - మంత్రి హామీ



2లో...

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : పార్లమెంట్ పరిధిలో ప్రస్తుతం నడుస్తున్న ఆర్వోబిల నిర్మాణాలను వేగవంతం చేసేలా అధికారులకు తగు సూచనలు జారీ చేయాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవిని నిజామాబాద్ ఎంపి అర్వింద్ కోరారు.



8 లో..

## పెసరబండ భూమికి

# మసిపూశారు

**సర్కారు భూమికి... సరిహద్దులు ఉండవట**

**15నిమిషాల డిజిటల్ సర్వేతో ముగించారు**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: పూర్వకాలంలో " రాజులు సొమ్ము రాళ్ల పాలు అన్నట్లు" గా.. ఈ కలియుగంలో డబ్బు బలం ఉన్నవాడే కబ్జాదారులుగా కొనసాగుతూ.. ప్రజలకు చెందవల్సిన సర్కారు భూములను కబ్జా చేస్తున్నారు. దీనికి అనుకూలంగా జిల్లా అధికార యంత్రాంగం.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూ సర్వే కోసం వచ్చిన అధికారులు చీమ చిట్టుకుమనకుండా.. ఎలాంటి సమాచారం లేకుండా అలా వచ్చి.. ఇలా 15 నిమిషాలలో డిజిటల్ సర్వే చేయించి, అక్కడి నుండి పలాయనం చేశారు. జమ్మికుంటకు శనివారం హుజురాబాద్ ఆర్డివో రమేష్‌బాబు, జిల్లా కొలతల విభాగం ఎడి ప్రభాకర్, డిఐఒఎస్ ఫయాజ్, సర్వేయర్ రవీంద్రచారి, తహసిల్దార్ రమేష్‌బాబుల ఆధ్వర్యంలో డిజిటల్ సర్వే ద్వారా భూమి కొలతలు వేశారు. పెసరబండ భూ కొలతలలో అధికార యంత్రాంగం.. కబ్జాదారులకు అండగా నిలుస్తున్న వైనంపై శనివారం జమ్మికుంట పట్టణంలో ఒక్కసారిగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



2లో...

## గర్భిణీ మహిళలకు వైద్య సేవలను సమర్ధవంతంగా అందించాలి

### గర్భిణీ మహిళలకు అందే వైద్య సేవలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో ఉన్న ప్రతి గర్భిణీ మహిళకు సంపూర్ణమైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులలో సమర్థవంతంగా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గర్భిణీ మహిళలకు అందే వైద్య సేవలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్బిణీల నమోదు తక్కువగా ఉందని, వారు పరిశీలించుకొని ప్రతి గర్బిణీ స్త్రీ 100శాతం రిజిస్టర్ అయ్యేలా చూడాలని, గర్బిణీ స్త్రీలు నమోదు కొరకు ఎల్ఎంపి లిస్ట్, నవ దంపతుల లిస్ట్ ప్రిపేర్ చేసి వారిని ట్రాక్ చేయాలని కలెక్టర్ సూచించారు.

2లో...

## ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేసి పరిరక్షించాలి



జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు ఏర్పాటు చేసి పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాస్థాయి ఎమ్మార్వో,ఎండోమెంట్,అధికారులతో శనివారం సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ శనివారం రోజున కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్లో తహశీల్దార్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో మండలంలోని ధరణి అప్లికేషన్లపై, కోర్టు కేసులు,ఎండోమెంట్ వక్ఫ్ భూములపై సమీక్ష సమావేశం నిర్వహించారు.అందరూ తహశీల్దార్‌లో వారి పరిధిలో గల ప్రభుత్వ భూముల సర్వే చేసి వారి యొక్క హద్దులు చూపెట్టి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.



2 లో..

## విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**వీర్నపల్లిలో పలు ప్రభుత్వ విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త: విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. వీర్నపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# ఆర్వోబీ నిర్మాణాల్లో వేగం పెంచేలా చర్యలు చేపట్టండి

మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా ఢిల్లీలోని కేంద్రమంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటి అయి,పార్లమెంట్ పరిధిలో రైల్వేలకి సంబంధించి,పెండింగ్‌లో ఉన్న పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వారానికి ఒకసారి నడిచే కాజీపేట్-దాదర్ రైలుని అత్యంత త్వరగా నడిపి వారానికి మూడుసార్లు నడిచేలా చేయాలని ఎంపి కోరగా,అతి కొద్ది రోజుల్లోగా రైలు నడిచేలా తగు చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.అదే విధంగా పార్లమెంట్ పరిధిలో అవసరమైన చోట్ల కొత్త ఆర్ఓబిలు,ఆర్ యుబిల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని,దేశ రాజదాని డిల్లీకి నిజాంబాద్ మీదుగా రైలు సర్వీస్‌ని నడపాలని పార్లమెంట్ పరిది మీదుగా తిరుపతి,ముంబైలకు కొత్త రైళ్లను నడపాలని కోరారు.అంతేకాకుండా గత రాష్ట్ర ప్రభుత్వాల జాప్యం కారణంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఆర్మూర్ ఆదిలాబాద్,బోధన్ బీదర్ రైల్వేలైన్ల మంజూరు చర్యలను వేగవంతం చేయాలని ఎంపి అరవింద్ కోరారు.అమృత్ భారత్ కింద 53 కోట్లతో చేపడుతున్న నిజాంబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఆయనకు వివరించారు.ఇవే కాకుండా పార్లమెంట్ పరిదిలో రైల్వేల అభివృద్ధికి సంబంధించిన పలుఅంశాలు రైల్వేమంత్రి దృష్టికి



తీసుకెళ్లినట్లు ఎంపి పేర్కొన్నారు.తాను చేసిన విజ్ఞప్తుల పట్ల మంత్రి సానుకూలంగా స్పందించి తగు చర్యలు చేపట్టేలా అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు మంత్రి 53 వివరించారని,దానికి వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎంపి అరవింద్ పేర్కొన్నారు.

# గర్భిణీ మహిళలకు వైద్య సేవలను సమర్ధవంతంగా అందించాలి

మొదటి పేజి తరువాయి...

శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గర్భిణీ మహిళలకు అందే వైద్య సేవలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణీల నమోదు తక్కువగా ఉందని, వారు పరిశీలించుకొని ప్రతి గర్భిణీ స్త్రీ 100శాతం రిజిస్టర్ అయ్యేలా చూడాలని, గర్భిణీ స్త్రీలు నమోదు కొరకు ఎల్ఎంపి లిస్ట్, నవ దంపతుల లిస్ట్ ప్రిపేర్ చేసి వారిని ట్రాక్ చేయాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ మహిళల జాబితా ప్రతి సూపర్ వైజర్ వద్ద ఉండాలని సూచించారు. కనీసం 80శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరగాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న 102 వాహనాలను ఉపయోగించుకొని గర్భిణీ స్త్రీలను పరీక్షలకు పంపాలని, ఏ రోజు ఏ గర్భిణీ మహిళలను పరీక్షలకు తీసుకు రావాలో జాబితా తయారు చేసుకోవాలని సూచించారు. ఎంఎల్‌హెచ్‌పి, హైరిస్క్ గర్భిణీ కేసులను నెల ముందుగానే ఫాలో అప్‌చేస్తూ అవసరమైన సమయంలో వెంటనే 108 వాహనంలో మాత శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రానికి తరలించేలా చూడాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో సూపర్



వైజర్లు సమయ పాలన పాటించాలని అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రం నందు అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రణాళిక రూపొందించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఎడిపిహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాణి శ్రీ, సూపర్ వైజర్‌లు, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.


# పిడిఎస్ రైస్ బహిరంగ వేలం

### జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్.జితేంధర్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ పిడిఎస్ బియ్యాన్ని ఈనెల 27న వేలం వేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి జితేంధర్‌రెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.1088 క్వింటాళ్ల రైస్‌తో పాటుగా 167 క్వింటాళ్ల తినడానికి పనికిరాని బియ్యం వేలం వేయడం జరుగుతుందన్నారు.జిల్లా సివిల్ సప్లై అధికారి పేరు మీద 3000 నాన్ రిఫండబుల్ డిడి తీసిన వారు వేలంలో పాల్గొనవచ్చునని ప్రకటనలో పేర్కొన్నారు.సెప్టెంబర్ 27న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాయంత్రం నాలుగు గంటలకు వేలం వేస్తున్నట్లుగా తెలిపారు.వేలంలో పాల్గొన్న తలచిన వారు 2 లక్షలు దరవాత్తుగా డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ పేరున డిడి తీయవలసి ఉంటుందని పూర్తి సమాచారం కోసం జిల్లా సివిల్ సప్లై కార్యాలయంలో 8639919527కు సంప్రదించాల్సిందిగా తెలిపారు.

# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని సన్మానించిన పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని సన్మానిస్తూ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి రాజీలేని పోరాటం చేసిన మీరు అభినందనీయులు అని,ఇక ముందుకూడ మీకు మాకు దిక్సూచిగా అండగా నిలవాలని,మీరు చేసిన సేవలు కాంగ్రెస్‌పార్టీ ఎప్పటికీ గుర్తు చేసుకుంటుందని మున్ముందు మీ సేవలు ఉపయోగించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,త్వరలోనే మిమ్మల్ని ఉన్నత స్థానంలో గౌరవిస్తామని అన్నారు.



# శిరిడి సాయిబాబా రెండవ రోజు దేవి వైభవ ప్రవచనాలు

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని శిరిడీ సాయిబాబా మందిరంలో,ప్రముఖ పౌరాణిక వేద పండితులు బ్రహ్మశ్రీ సభాపతి తిగుళ్ల విషుశర్మచే దేవి వైభవం ప్రవచన కార్యక్రమం రెండవ రోజు ఘనంగా ప్రారంభమైంది.మెల తాళాలతో గ్రంథ రాజాన్ని నిర్వాహకులు తలపై మోస్తూ హారతులతో ఎదుర్కొని వేదిక వద్దకు తెచ్చారు.ఆలయ అద్యక్షులు డా.సతీష్‌కుమార్,సౌజన్యంతో నిర్వహకులు మార లక్ష్మినారాయణ,మార రాజేశం,మార కైలాసం అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం దేవి వైభవం పౌరాణిక పురాణం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు వేనయ్య,ప్రముఖ ఇంజనీర్ భారవిశర్మ,చెళ్లం స్వరూప,తవుటు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.







## విద్యార్థులు చదువులతోపాటు

# క్రీడల్లోనూ రాణించాలి

మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని తరగతి గదులు, వంట గది, సామగ్రి, స్కూల్ ఆవరణ పరిశీలించారు. మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో భోజనం గది, కిచెన్, ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. మెనూలో ఏ ఆహార పదార్థాలు పెట్టారో అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ బిల్డింగ్‌పైకి ఎక్కి చూశారు. బిల్డింగ్‌పైకి ఎక్కే ద్వారానికి తాళం వేయాలని, అవసరం ఉన్న చోట గ్రిల్స్ పెట్టించాలని, విద్యాలయం ఆవరణ, వీధిలో విద్యుత్ దీపాలు, ఏర్పాటు చేయాలని సూచించారు. వీర్నపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ మండల స్థాయి వాలీబాల్ పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. వారితో సరదాగా కాసేపు వాలీబాల్ ఆడి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారుచదువుతోపాటు ఆటల్లో రాణించేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఈఓ రమేష్ కుమార్, జిసిడిఓ పద్మజ, తహశీల్దార్ మారుతి రెడ్డి, ఆయా శాఖల అధికారులు తదితరులున్నారు.

# ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేసి పరిరక్షించాలి

మొదటి పేజి తరువాయి...

జిల్లాస్థాయి ఎమ్మార్వో,ఎండోమెంట్,అధికారులతో శనివారం సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.శనివారం రోజున కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్లో తహశీల్దార్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలోని ధరణి అప్లికేషన్లపై,కోర్టు కేసులు,ఎండోమెంట్ వక్ఫ్ భూములపై సమీక్ష సమావేశం నిర్వహించారు.అందరూ తహశీల్దార్‌లో



వారి పరిధిలో గల ప్రభుత్వ భూముల సర్వే చేసి వారి యొక్క హద్దులు చూపెట్టి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ధరణికి సంబంధించిన అప్లికేషన్లపై త్వరితగతిన ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పి ఆదేశాలు జారీ చేసినారు.ఈ ప్రభుత్వ ఆదేశాలతో క్రమం తప్పకుండా భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాల నిమిత్తం భూములను గుర్తించి జిల్లాలో అభివృద్ధికి,అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ,కోరుట్ల మెట్‌పల్లి ,ఆర్డీవోలు మధుసూదన్,శ్రీనివాస్,కలెక్టరేట్,ఏవో,హన్మంత్‌రావు,కలెక్టరేట్ సూపరిడెంట్స్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూవివాదంలో రైల్వే మాజీ ఉద్యోగిని హత్య చేసిన నిందితుని అరెస్ట్

**- పరారీలో మరో ఇద్దరు**

**- వివరాలను వెల్లడించిన పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



భూవివాదంలో రైల్వే మాజీ ఉద్యోగిని హత్య చేసిన నిందితున్ని పెద్దపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 19న కొత్తపల్లి గ్రామంలో రైల్వే మాజీ ఉద్యోగి కలవేన రాజేశంను హత్య చేసిన కేసులో కొత్తపల్లి గ్రామానికి చెందిన సింగరేణి మాజీ ఉద్యోగి కలవేన లక్ష్మయ్యను అరెస్ట్ చేసినట్లు ఏసిపి తెలిపారు. అన్నదమ్ముల కుమారులైన కలవేన రాజేశం, కలవేన లక్ష్మయ్యలకు గత కొన్ని సంవత్సరాలుగా భూమి విషయంలో వివాదం జరుగుతుందని తెలిపారు. ఈ భూ వివాదాలు మనస్సులో పెట్టుకొని ఈ నెల 19న మధ్యాహ్నం తన పొలం దగ్గర మోటార్ సైకిల్ పెట్టుకొని పనులు చేసుకొని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో కలవేన రాజేశంతో కలవేన లక్ష్మయ్య అతని ఇద్దరు తమ్ముళ్లు మల్లయ్య, రాజయ్యలతో కలిసి గొడవ పెట్టుకొని పథకం ప్రకారం కర్రతో వెనుక నుంచి తలపై కొట్టి చంపారని తెలిపారు. మృతుని కుమారుడు కలవేన సాయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ నిందితున్ని అతని ఇంటి వద్ద పట్టుకొని,రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా ఈ కేసులో కలవేన రాజయ్య, మల్లయ్యలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. సాక్ష్యాధారాలను సేకరించి, కేసును చేధించి, నిందితున్ని పట్టుకున్న పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్‌ను పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ ఈ సందర్భంగా అభినందించారు.

## చర్లపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- బైక్‌ను ఢీ కొట్టిన స్కూల్ బస్**

**- ఇద్దరికీ తీవ్రగాయాలు**

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి-దమ్మన్నపేట్ కూడలి వద్ద స్కూల్ బస్సు బైక్ ఢీ కొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో జగిత్యాలకు తరలించారు.శనివారం సాయంత్రం స్కూల్ నుండి విద్యార్థులను ఇంటికి చేర్చే క్రమంలో ధర్మారం నుండి జగిత్యాల వైపు వెళ్తున్న బ్రిలియంట్ స్కూల్‌కు చెందిన బస్సు నెంబర్ టిఎస్ 02 యుఎ 0018 గల బస్సు చెర్లపల్లి దమ్మన్నపేట కూడలి వద్దకు రాగానే దమ్మన్నపేట వైపు నుండి వస్తున్న బైక్‌ను ఢీ కొనగా పెగడపల్లి మండలం ఏడుమోట్ల పల్లెకు చెందిన రావర్ల శంకరయ్య,గోపాల్‌లు తీవ్ర గాయాలపాలైనారు.వీరిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో జగిత్యాలకు తరలించారు.సంఘటన స్థలంను పరిశీలించి పోలీసుల కేసు నమోదు చేసినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మంత్రి శ్రీధర్‌బాబు శ్రీధర్‌బాబును సన్మానించిన రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు ఆయన శాలువా కప్పి సన్మానించారు. సింగరేణి చరిత్రలో మొదటి సారిగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల్లో నుంచి 5వేల రూపాయల వాటాను దసరా కానుగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించినందుకు ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల పక్షాన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి, సెంట్రల్ క్యాంపెయినింగ్ ఇన్‌ఛార్జి వికాస్ కుమార్ యాదవ్ తదితరులున్నారు.

## ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు

కల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కల్వశ్రీరాంపూర్ మండలం తారుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థినీలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఇద్దరు ఉపాధ్యాయులు సదానందం,అబ్దుల్ ఖాదిరిలను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సస్పెండ్ చేస్తూ డిఈవో జనార్థన్ రావు ఉత్తర్వులు ఇచ్చారు.

## జగిత్యాల జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారిగా ఎస్.లక్ష్మి మనోహర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా పశువైద్య పశు సంవర్ధక శాఖ అధికారిగా డాక్టర్ ఎస్ఎల్ మనోహర్ పదోన్నతి పదవి బాధ్యతలు చేపట్టారు.గతంలో మహబూబ్ జిల్లా పశువైద్య కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌లుగా పనిచేస్తూ డిప్యూటీ డైరెక్టర్ పదోన్నతి పొంది జగిత్యాల ఖాళీగా ఉన్నటువంటి డిప్యూటీ డైరెక్టర్ పోస్టులో నియామకం పొంది బాధ్యతలు స్వీకరించారు.డివిహెచ్‌వో మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో పిపిఆర్ టీకాలు గొర్రెలకు మేకలకు ఇస్తున్నామని త్వరలోనే పశుగణన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామాలలో పశువులకు మేకలకు గొర్రెలు అనారోగ్యానికి గురైతే వెంటనే పశు వైద్యులను సంప్రదించి సలహాలు సూచనలు పాటిస్తూ వైద్య సహాయం పొందాలని పేర్కొన్నారు.

## న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులను వర్తింపజేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

జూన్ 2019 తరువాత వచ్చిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులను వర్తింపజేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శైలజ విజ్ఞప్తి చేశారు. గోదావరిఖని ఐలు అధ్యక్ష, కార్యదర్శులు ఆసంపల్లి రవి కుమార్, రామటెంకి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర లా సెక్రటరీకి పోస్టు కార్డులను శనివారం పంపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోదావరిఖనిలో దాదాపు 70 మంది 2019 జూన్ తరువాత నమోదు అయిన న్యాయవాదులున్నారని వారికి నేటికీ హెల్త్ కార్డులు రాలేదని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది న్యాయవాదులకు హెల్త్ కార్డులు లేవని, తక్షణమే 2019 జూన్ తరువాత వచ్చిన న్యాయవాదులందరికీ తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోషిక ప్రకాష్, ఎరుకల ప్రదీప్ కుమార్, గాదె శ్రీలత, రేష్మ, సుజాత, షానవాజ్, రజిత, స్రవంతి, నూతి సురేష్, వేణు, శ్రీకాంత్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఇద్దరికీ నాలుగు రోజుల జైలు శిక్ష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో ఇద్దరికీ నాలుగు రోజులు జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ గంప కరుణాకర్ శనివారం తీర్పునిచ్చారు.ట్రాఫిక్ ఎస్సై రాంచంద్రం తెలిపిన వివరాల ప్రకారం వడ్డకొండ నాగభూషణం,పూడూరు గ్రామం,కొడిమ్యాల, గుండేటి మధుసూదన్,మెట్‌పల్లి అనే ఇద్దరు వ్యక్తులు అతిగా మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో కేసు నమోదు చేసి సంబంధిత కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఒక్కరికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలి వారి ప్రాణాలు పోవడానికి కూడా బాధ్యులు అవుతున్నారు.కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై సూచించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలోని శివ రామకృష్ణ థియేటర్ దగ్గర జయశంకర్ భూపాలపల్లిజిల్లా రేగొండకు చెందిన పున్నాల కరుణాకర్ రెడ్డి (38) అనే వ్యక్తి పురుగుల మందు సేవించి శనివారం ఆత్మహత్యకు యత్నించారు. పురుగుల మందు సేవించి అక్కడే పడిపోయిన అతన్ని గమనించిన స్థానికులు సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో పరిస్థితి విషమించి మృతి చెందాడు. కరుణాకర్ రెడ్డి ఆత్మహత్యకు గల కారణాలను దర్యాప్తు చేస్తున్నామని వేములవాడ టౌన్ ఎస్ఐ రమేష్ తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం చల్‌గల్‌కు చెందిన వి.రమణ 55 సంవత్సరాలు హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా రూరల్ గ్రామంలో చోటుచేసుకుంది.కంట్రోల్ రూంలో విధులు నిర్వహించి తన ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో శనివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో గుండెపోటు మృతి చెందారు.రమణ మృతితో అతని కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.భార్య కొడుకు కూతురు ఉన్నారు.తన సహచరులతో స్నేహపూర్వకంగా మెదిలే రమణ మృతి పట్ల సహచర పోలీసులు అధికారులు సంతాప తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ పితామహుడు కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం అడహక్ కమిటీ ప్రెసిడెంట్ వలస నీలయ్య అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ప్రత్యేక తెలంగాణ కోసం కృషి చేసిన త్యాగమూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. నాయకులు సుధాకర్,సదానందం,అడహక్ కమిటీ సభ్యులు డివిఎస్ మూర్తి,వెంకట చందు,రాజేష్,భాస్కర్, మురళి,రాజేశం, సతీష్‌కుమార్, కనకరాజు,శంకరయ్య,మల్లేశములతో పాటు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టివేత

**- జోరుగా సాగుతున్న అక్రమ రేషన్ బియ్యం దందా....???**

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం ముత్యంపేట వరద కాలువ పక్కన షెడ్డులో అక్రమంగా నిలువ చేసిన సుమారు 40 నుండి 50 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు శనివారం సాయంత్రం పట్టుకున్నారు. హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు సివిల్ సప్లై డిటి శ్రీనివాస్ ఎఫ్ఐ స్వామి, మల్యాల తిరుపతి, కానిస్టేబుల్ హైమత్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ అక్రమ రేషన్ బియ్యం పట్టుకోని సివిల్ సప్లై గోదాం కు తరలించినట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి తెలిపారు.

**- హైదరాబాద్ అధికారులు సమాచారం ఇస్తేనే దాడులు....**



కాగా స్థానికంగా అధికారులకు హైదరాబాద్ నుండి ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ అధికారులు సమాచారం ఇస్తే కానీ ఈ దాడులు జరగకపోవడం పట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. పై అధికారులు సమాచారం అందిస్తే వెళ్ళిన అధికారులు సంఘటన పై పూర్తిస్థాయిలో విచారణ చేయకుండా బియ్యాన్ని పట్టుకోని గోదాంకు తరలించి చేతులు దులుపుకుంటున్నట్లు విమర్శలు వస్తున్నాయి. మల్యాల మండలం కొండగట్టు, ముత్యంపేట కేంద్రంగా జరుగుతున్న ఈ రేషన్ దందా పై అధికారులు నిఘా వేసి అక్రమ రేషన్ బియ్యం దందా సూత్రధారుల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

EDUCATION

★ English SpeakUp Academy provides personalized English training for students, housewives, employees, and job seekers. Enhance your career with our flexible, at-home or Zoom classes. Call 9666 960 921

(Ro.No. 24592)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల మున్సిపల్, విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ అన్న ం లావణ్యఅనీల్, జగిత్యాల జిల్లా పద్మశాలీ సంఘ అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ బాపూజీ నిరంతరం తెలంగాణ కొరకు శ్రమించిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, రాష్ట్ర నాయకులు గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, చెన్న విశ్వనాథం, జక్కుల జగదీశ్వర్, గుడ్ల మనోహర్, ఆడెపు మధు, పద్మశాలీ సంఘ అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, నాయకులు బింగి వెంకటేష్, జిందం లక్ష్మీనారాయణ, వినయ్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఖయ్యూం, మురళి, రవి, వినయ్, రాజ్‌కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక క కార్గిల్ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమకారుడు ఆచార్య కొండా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారన్నారు. కన్నకలలు తీరకముందే తుది శ్వాస విడిచారని అనేక ఉద్యమాల్లో క్రియాశీలకంగా నిలిచిన బాపూజీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తన సర్వస్వం ధార పోశారన్నారు. తన జీవితకాలం అంతా ప్రజల కోసమే పరితపించాలని తెలంగాణ తొలి తరం ఉద్యమకారులు బాపూజీ ఒకరని తెలంగాణ విముక్తి కల్పించేందుకు నిజాం పాలకులకు ఎదిరించారన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమకారులకు ఆదర్శంగా నిలిచారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా సీనియర్ నేతగా తన ప్రభావాన్ని చూపగలిగారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఏ. నయీం, మచ్చ కవిత, ఎంబేరి నాగభూషణం, అన్నం అనీల్, సత్యనారాయణ, రమేష , రంజిత్‌గుప్తా, ముజ్జు ప్రసాద్, రాజేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛతా హి సేవా 2024పై అవగాహన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



స్వచ్ఛతా హి సేవా 2024 కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2వరకు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ బట్టు తిరుపతి అన్నారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు తడి, పొడి, హానికర చెత్త వేరు చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను, ప్లాస్టిక్ వాడకం ద్వారా కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత, సంపూర్ణ స్వచ్ఛత, స్వచ్ఛతా హీ భాగీదారీ, ప్రజల భాగస్వామ్యం, అవగాహన, న్యాయవాదంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సానిటరీ ఇన్స్ పెక్టర్ బాలె అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోనెల మహేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్

రాయికల్, ప్రభాతవార్త

ప్రజలు సీజనల్ వ్యాధుల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. మండలంల్లోని అల్లీపూర్ గ్రామంలోని పల్లె దవాఖానను శనివారం పరిశీలించి, మందుల వివరాల తనిఖీ చేశారు. రాయికల్ పట్టణంలోని ఇందిరానగర్, బుడగ జంగాల కాలనీలో జ్వరాల నియంత్రణ చర్యలపై సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్ప త్రిలో రక్త పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. రాయికల్, జగిత్యాల ఆస్పత్రిలో జ్వరాలకు ప్రత్యేక పడకలు ఏర్పాటు చేశామని, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి సూచనలు ఇస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ సత్యనారాయణ, హెచ్ఈఓ సాగర్‌రావు, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ కడకుంట్ల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత గుండె వైద్య శిబిరం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని 15వ వార్డు సినారే భవన్‌లో హాజీపురలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 3వందలకు పైగా రోగులకు బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఈకోలను ఆస్పత్రి జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హర్షిత్‌లు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్యం శిబిరం నిర్వహించామన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా సెలవులతో సంబంధం లేకుండా రాత్రి పగలనే తేడా లేకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఆడెపు కమలమధు, ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, ముజ్జు, దాసరి చంద్రశేఖర్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జగిత్యాల జడ్జీ ప్రత్యేక పూజలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో జగిత్యాల జిల్లా జడ్జీ అరుణ్‌కుమార్ సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి శేష వస్త్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు. .

## దేవీ శరన్నవరాత్రోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కళాశాల మైదానం ఆవరణలో గల శ్రీదుర్గా దేవాలయం వద్ద దేవీ శరన్నవరాత్రోత్స వాల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు పెండెం గణేష్ మాట్లాడుతూ 9రోజుల పాటూ వేడుకలను ఘనంగా నిర్వహించబడు తుందని, ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

మేడిపల్లి, ప్రభాతవార్త

బీసీ సంక్షేమ కట్లకుంట నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కట్ట రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బిరుదురాజు అశోక్, ఉపాధ్యక్షులుగా ద్యావనవేని మల్లేష్‌యాదవ్, కోశాధికారి శ్రీరాముల విజయ్‌లను ఎను న్నుకున్నారు. గ్రామంలోని 17బీసీ కులాల సభ్యులు పాల్గొనగా కార వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చెట్టి మల్లేశం , బక్కశెట్టి చంద్రయ్య, అంజయ్య, శ్రీనివాస్, రాజన్న, రాజిరెడ్డి, రంజిత్, అనీల్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు



# సీయం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ప్రభాతవార్త

ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుల ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండలాధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి నాయకత్వంలో మేడిపల్లి మండల కేంద్రంలోని పోతు దేవక్క (31వేలు), మకిలి సుగుణ (40వేలు), గౌరికర్ రేఖ (49వేలను) సీయం సహాయనిధి చెక్కులను అందజేశారు. ముఖ్యమ ంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన ్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చేపూరి నాగరాజ్, ఉపాధ్యక్షులు మారం నర్సారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మ్యాదరి లాజర్, గ్రామ అధ్యక్షుడు పుండ్ర సురేందర్‌రెడ్డి, నాయకులు నర్సయ్య, శంకర్, రాజేష్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ సర్దుబాటు జీవోపై పునరాలోచన చేయాలి

## టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

ఉపాధ్యాయ సర్దుబాటు జీవోపై పునరాలోచన చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య అన్నారు. శనివారం జగిత్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరి అయింది కాదని తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలో భాగంగా జీవోను తెచ్చిందన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో బడుగు బలహీన వర్గాల, నిరుపేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తొ ఉన్నారు. వారికి నాణ్యమైన విద్య అందాలంటే విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున నియమించినప్పుడే ప్రభుత్వం లక్ష్యం నెరవేరుతుందని నిన్న ప్రభుత్వం ఇచ్చిన జీవోను తక్షణమే వెనక్కి తీసుకొని ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వం కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల అనే పథకాలతో ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని మంచి లక్ష్యంతో ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇలాంటి సందర్భంలో అసంబద్ధ జీవోలు తెస్తూ గందరగోళానికి గురి చేయొద్దు అని కోరారు. విద్యార్థులకు పాఠశాలలో కనీస అవసరాలు అయిన తరగతి గదుల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, డిజిటల్ తరగతుల భోధన, ప్రతి పాఠశాలకు ఉచిత కరెంటు సౌకర్యం, పారిశుద్ధ్య కార్మికుల నియామకం తదితర పథకాలతో అభివృద్ధి పథంలో విద్యారంగాన్ని తీసుకువస్తున్న సందర్భంలో ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో ఇతర ప్రాంతాలకు పంపినట్లయితే పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని నాణ్యమైన విద్య ఎలా అందుతుందని అన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

## జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



వయోవృద్ధులైన కన్నతల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే అని విస్మరిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో మదుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్దుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్లను, కూతుర్లను ఆర్డీవో ముందు విచారణకు హాజరయ్యారు. విచారణల్లో రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన ఒరుగంటి మల్లవ్వ, కొడిమ్యాల మండలం రామకిష్టపూర్ కందునపల్లి మల్లారెడ్డి, బీర్‌పూర్ మండలం కమ్మునూర్ గ్రామానికి చెందిన తోట భూమ రాజంల పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో ఆ వృద్దుని కొడుకులు, కోడళ్లను విచారిం చారు. ఈ మేరకు బాధిత కొడుకులు, కోడళ్లను ఆర్డీవో విచారిం చారు. సీనియర్ సీటిజెన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తల్లిదండ్రుల పక్షాన వాదనలు వినిపిం చారు. ఆర్డీవో ఫిర్యాదు దారుల, కొడుకుల, కోడళ్ల, కూతుర్ల వాంగ్మూలంలను సాక్ష్యా దారాలు పరిశీలించారు. అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్దులైన తల్లి దండ్రులను పోషించక నిరాధరిస్తూ వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్షతో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకులకు కోడళ్లను, కూతుర్లను హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు సంరక్షణకు ఆదేశించారు. ఈ విచారణలో ఆర్డీవో కార్యాలయం ఎవో తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, కమిటీ ప్రతినిధులు వెల్ముల ప్రకాష్‌రావు, సీనియర్ సహాయకులు నర్మద, పద్మజ, ఎఫ్ఆర్‌వో కొండ య్య, తదితరులున్నారు.

# సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నివాళులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంగడి బజార్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి హరి అశోక్‌కుమార్ మాట్లాడారు. బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం మొట్ట మొదటిసారిగా మంత్రి పదవికి రాజీనామా చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు, బొల్లం విజయ్, పిసి హన్మంత్‌రెడ్డి, సతీష్‌రాజు, మానాల కిషన్, వూటూరి గౌరి శంకర్, పుప్పా నర్సింగరావు, దేవేందర్‌రావు, నారాయణ, కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహాగణపతికి అభిషేక పూజ కార్యక్రమాలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండల రూరల్ గ్రామమైన పొలాసలో శనివారం రోజున సంకష్ట హర చతుర్థి సందర్భంగా సహస్ర వేయి లింగాల దేవాలయంలో మహా గణపతికి అభిషేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గణపతి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి ప్రసాదాలు భక్తులకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు నలమాస గంగాధర్ వెంట కొయ్యడ శేఖర్ దయాకర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# మల్యాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బైపాస్ మార్గంలో గల బాపూజీ విగ్రహం వద్ద మల్యాల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులతో పలువురు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సమాజంలోని పౌరులందరి బాధ్యత అని జగిత్యాల మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజ సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని, ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞను నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించి, కళాశాల ఆవరణలోని పిచ్చిమొక్కలు తొలగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆలియామక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతిరెడ్డి, అధ్యాపకులు తిరుపతి, రిజ్వానా, సునీత, శ్రీలత, జగన్, రాజయ్య, సుమేరా, సాజీద్, మాజిద్ పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



# పెరటి కోళ్ల పెంపకంతో అధిక లాభాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంతాల్లో పెరటి కోళ్ల పెంపకం ద్వారా మహిళలు అధిక ఆదాయాన్ని సంపాదించుకునే అవకాశముందని మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, ఎపిఎం త్రివేణిలు అన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా శ్రీసాయి మండల సమాఖ్య ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మహిళా సంఘ భవనంలో ఏర్పాటు చేసిన పెరటి కోళ్ల పంపిణీలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ చేతుల మీదుగా మహిళా సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. అనంతరం ఎపియం త్రివేణి మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకంలో మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మహిళా సంఘ సభ్యులకు ప్రోత్సాహం కల్పిస్తున్నదని అందులో భాగంగా మండలంలో 140 పెరటి కోళ్ల యూనిట్లకు ఎంపిక చేయడం జరిగిందని 40 యూనిట్లను పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు, విఓఏలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్ర సందర్శన

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల క్లస్టర్ పరిధిలోని గ్రామమైన చర్లపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారులు రైతులతో క్షేత్ర సందర్శన చేశారు. క్షేత్ర సందర్శనలో భాగంగా పత్తి, వరి పొలాలు పరిశీలన చేయడం వరిలో ముఖ్యంగా బ్యాక్టీరియా ఎండు తెగులు, మొగి పురుగు గుర్తించడం జరిగిందని ఏఈవో వినోద్ తెలిపారు. వీటి నివారణకు ప్లాంటమైసిన్/అగ్రోమైసీన్ లేదా సిఓసి, మోగి పురుగుకు కారుటాప్ హైడ్రోక్లోరైడ్ 50 స్ప్రే చేసుకోవాలని, వడ్ల మీద గడ్డి లేకుండా చూడాలని తెలియజేశారు. పత్తిలో గులాబి రంగు పురుగు ఆకుల మీద మచ్చలు పేను గుర్తించడం జరిగిందని వీటికి సాప్ ఏసి పెట్ స్ప్రే చేసుకోవాలని రైతులకు వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి గ్రామం మాజీ సర్పంచ్ అజ్మీర ప్రభాకర్, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఆధ్వర్యంలో పోషణ మహా కార్యక్రమం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కండ్లపల్లి చర్లపల్లి గ్రామాలలో పోషణ మహా కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడీ సూపర్వైజర్ నీలిమ తెలిపారు. సెప్టెంబర్ ఫస్ట్ నుండి 30 వరకు ప్రతి సంవత్సరం సెంట్రల్ లెవెల్‌లో పోషణ మహా కార్యక్రమం నిర్వహించుకుంటామని, పోషకాహారం గురించి పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధుల గురించి వివరించడం జరిగిందని అలాగే అంగన్వాడీలలో నిర్వహించే ఆరోగ్య లక్ష్మి గురించి చెప్పడం, గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలోని భోజనం చేయాలని చిరుధాన్యాలలో ఉండే పోషకాల గురించి ఆకుకూరల గురించి అందుబాటులో దొరికే ఆహార పదార్థాలు ఉపయోగించుకోవాలని అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ ప్రైమరీ కేంద్రాలుగా మార్చబడినవి కాబట్టి పిల్లలను ప్రైవేట్ స్కూలుకు పంపకుండా అంగన్వాడీకి పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోషణ మహా కార్యక్రమంతో పాటు పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్స్, ఎఎన్ఎంలు, ఆశలు, గర్భిణీలు, బాలింతలు, అత్తలు, ఇతర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# చెరువులు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**

చెరువులు, కుంటలకు సంబంధించిన భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మెటుపల్లి పట్టణంలో పెద్ద చెరువు స్థలంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన ఇరువురు ఇంటి యజమానులకు, అలాగే చెరువు స్థలంలో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు సంబంధించి ప్రధానోపాధ్యాయునికి ఇటీవల ఇరిగేషన్ అధికారులు నోటీసులు అందజేశారు. ఈ విషయమై మున్సిపల్ పరిధిలో ఉన్న చెరువుకు దగ్గరలో గల ఇండ్లను శనివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం చెరువుకు అనుకుని నిర్మాణం చేసిన నోటీసులు అందిన ఇళ్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇక ముందు ఇలాంటి అక్రమ కట్టడాల నిర్మాణం జరగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషన్ మోహన్, ఇరిగేషన్ డీఈ అరుణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరలు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు బాపూజీ సేవలు చిరస్మరణీయం

### కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

**మెట్‌పల్లి, అర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమైనవని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు హైదరాబాద్ నుండి ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుచేసిన పోరాటంలో కీలకపాత్ర పోషించారన్నారు. సామాజిక ఉద్యమకారుడు, తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రత్యేక తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రత్యేక తెలంగాణ కోసం మంత్రి పదవినే త్యాగం చేసి, రాష్ట్రం వచ్చే వరకు ఏ పదవీ చేపట్టనని శపథం చేశారని పేర్కొన్నారు. రాజకీయంగా శాసనసభ సభ్యుడిగా, శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా వివిధ హోదాల్లో పనిచేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు పోరాటంలో మంత్రి పదవికి సైతం రాజీనామా చేసి వారి వంతు నిరసన తెలియజేశారని గుర్తు చేశారు. వారి జీవన విధానం నేటి తరానికి ఆదర్శ ప్రాయమన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో వృద్ధురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**మెట్‌పల్లి, అర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**



మెట్‌పల్లి పట్టణంలోని 14వ వార్డులో అనారోగ్యంతో శనివారం మృతి చెందిన మహిళ దనుసారం సావిత్రి భౌతికయానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబానికి 14వ వార్డు బిజెపి ఇన్చార్జి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికేల నవీన్ పరామర్శించి రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. 14వ వార్డులో పేద కుటుంబాలకు చెందినటువంటి వాళ్ళకు ఎటువంటి ఆర్థిక సహాయం అయినా చేయడానికి ముందు ఉంటానని తెలిపారు.

# పోషకాహారంతో ఆరోగ్యానికి మేలు

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**




మహిళలు సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ షమీం సుల్తానా పేర్కొన్నారు. మండలంలోని ఆత్మకూర్, పాటిమీదితండా గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మహోత్సవం కార్యక్రమాలలో భాగంగా శనివారం గర్భిణీ, బాలింతల పోషకాహారం, ఆరోగ్యలక్ష్మి పథకం గురించి వివరించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. కిశోర బాలికలకు రక్తహీనతపై అవగాహన, తీసుకోవలసిన పౌష్టికాహారం బాలామృతం గూర్చి వివరించారు. అలాగే ప్రీస్కూల్ పిల్లలకు కొత్త సిలబస్ ఆటపాట, కథ కార్యక్రమాల గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, రాజేశ్వరి, ప్రమీల, ఆశా కార్యకర్తలు, మహిళలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**మెట్‌పల్లి, అర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**

పద్మశాలి పట్టణ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శనివారం ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు తెలంగాణ సాధన ఉద్యమ యోధుడు మాజీ మంత్రి వర్యులు దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శాస్త్రి చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ అధ్యక్షులు ధ్యాన పెల్లి రాజారాం, ఉపాధ్యక్షులు సంకు ఆనందు, కార్యదర్శి భీమనాతి సత్యనారాయణ, బెతు భాస్కర్, అన్నం నాగరాజు, గుంటుక గౌతం, వడ్డేపల్లి శ్రీనివాస్, ద్విజేందర్ 24 వాళ్ళ పద్మశాలి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ సాధన ఉద్యమ యోధుడు మాజీ మంత్రి వర్యులు దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శాస్త్రీ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూల మాలవేసి వర్ధంతి కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి పొన్నాల రమేష్, మాజీ సర్పంచ్ గూడూరు తిరుపతి, ఆడేపు రమణ, జాజాల రాజగోపాల్, జాకీర్ ఉల్లెందుల, రమేష్, నాగరాజు, పుల్లూరు వెంకటేశు, ప్రసాద్, చరణ్ సింగ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## బిజెపి ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యక్రమాలు

**మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**



భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ పిలుపు మేరకు పండిట్ దీన్ దయాల్ మహాత్మా గాంధీ జయంత్ మహ్మాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు సేవ పక్షం పేరుతో వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు సేవ పక్షం జగిత్యాల జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి శ్రీనివాస్ తెలిపారు. అందులో భాగంగా రక్తదాన శిభిరాన్ని మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంకులో 15 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 15 రోజులు వైద్య శిభిరాలు, ఫోటో ఎగ్జిబిషన్, స్వచ్ఛత అభియాన్, మెగా మెంబర్షిప్ డ్రైవ్, మెగా మెల్త్ క్యాంపులు, నరేంద్రమోడీ జి సేవ భవన్ గురించి మేధావుల సదస్సులు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, మహాత్మ గాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రి విగ్రహాలను శుభ్రపరచి అలంకరణ కార్యక్రమం ఖాదీ దుస్తులను కొనుగోలు చేయడం చేపడుతున్నట్లు తెలిపారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, జిల్లా ప్రధాన యాదగిరి బాబు, బీజేవైఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధోనీకేల నవీన్, బీజేవైఎం కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ రాఘవరెడ్డి, బొడ్ల గౌతం కలిగోట శ్రీకాంత్, భీమనాథ్ విజయ్, నిఖిల్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**

మండలంలోని గోదురు గ్రామంలో శనివారం నాలుగవ



అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం పై ఇబ్రహీంపట్నం మండల సూపర్వైజర్ శోభారాణి గర్భవతులకు, బాలింతలు తీసుకునే ఆహారం గురించి తగు జాగ్రత్తలు తెలియజేశారు. అలాగే తల్లిపాల ప్రాముఖ్యత రక్తహీనత గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఏ.ఈశ్వరి, ఆశా కార్యకర్త సిహెచ్ విజయ, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలో ఈనెల 24 నుంచి నిర్వహించే జిల్లా స్థాయి క్రీడా పోటీలకు జడ్పీహెచ్ఎస్ గోధూర్ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి మధు తెలిపారు. ఈ సందర్భంగా పిడి డాకూరి రవి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.



# సిఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం పట్టింపు లేని విధానలతో ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులకు గురువుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఏబివిపి నాయకుడు అంగూరి రంజిత్ అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ పట్టణంలోని నేతన్న చౌక్‌లో శనివారం ఏబివిపి రాష్ట్ర కన్వీనర్ రంజిత్ అధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ఒకే రోజులో జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో నాలుగు సంఘటనలు జరిగిన ప్రభుత్వం పట్టించుకు లేదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే విద్యార్థుల బతుకులు అగం చేయడమేనా అని అన్నారు. జిల్లాలో తరుచు సంఘటనలు జరిగిన ప్రభుత్వ విప్ ఎందుకు స్పందించడం లేదని అన్నారు. గురుకుల హాస్టల్స్ విద్యాసంస్థలలో అనేక సమస్యలతో భయం పడుతు విద్యార్థులు బయటకు చెప్పకుండా ఉంటున్నారని అన్నారు. సమస్యలు చెప్పిన అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ఉపాధ్యాయిలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థినులతో అసభ్యంగా ప్రవరిస్తూ వేదిస్తున్న ఉపాధ్యాయిలపై చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాజు, ఫోరమ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్, శ్రీనివాస్, ధనుష్, శివ, వినయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు

**-నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు**

**-సింగిల్ విండో కార్యాలయంలో మహజన సభ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రైతులు సంఘ సభ్యుల సహకారంతో సహకార సంఘాలు దినదినాభివృద్ధి చెంది రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మహజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సహకారంతో జిల్లా వ్యాప్తంగా సహకార సంఘాలు లాభాల బాటలో నడుస్తున్నట్లు తెలిపారు. సంవత్సరంలో మండల కేంద్రంలోని సహకార సంఘం ద్వారా రూ. 31లక్షల ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు. 25 లక్షల రూపాయల విలువ గల విత్తనాలు పంపిణీ చేయడంతో పాటు రూ. 13కోట్ల పంట రుణాలు, రూ. 90లక్షల ఎల్‌టీ రుణాలు రైతులకు అందచేసినట్లు తెలిపారు. సహకార సంఘం ద్వారా రైతులకు రూ. 25 కోట్ల రుణాలు అందించామన్నారు. సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన డిజిల్, పెట్రోలు బంక్ ద్వారా కోటి రూపాయల లావాదేవీలు జరిగాయన్నారు. సహకారం సంఘం ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో గోరంటాల గ్రామంలో మినీ రైస్‌మిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ నెల ఆఖరిలో రైతులకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. గ్రామాలలో గోదాం నిర్మాణాలు చేపట్టి ప్రారంభించుకున్నట్లు వెల్లడించారు. ఒకప్పుడు ఏమిలేని సహకార సంఘాలలో పారదర్శకంగా అందరి సహకారం, ప్రోత్సాహంతో అభివృద్ధి బాటలో పయని స్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు



అనేక రకమైన సేవలు అందించాలనే లక్ష్యంతో సహకార సంఘాలు ముందుకు వెళ్తునట్లు అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షుడు రామాంజగౌడ్, సెస్ డైరెక్టర్ గౌనినేని నారాయణరావు, డైరెక్టర్లు, పురం రాజేశ్వర్‌రావు, మల్యాల రాజువీర్, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, రాగుల అంజిరెడ్డి, చెరుకూరి మురళి, బోయిని నర్సయ్య, మద్దుల రమణ, అజ్మీర్ బీమ్లా, మోతే దేవారెడ్డి, అరుట్ల రాజిరెడ్డి, కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డిలతో పాటు సింగిల్ విండ్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా కొమిరిశెట్టి విజయ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటికి నూతన కమిటిని నియమించారు. చైర్మన్‌గా కొమిరిశెట్టి విజయ తిరుపతిని నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేశారు. ఉపాధ్యక్షులుగా పాతూరి అంజిరెడ్డి, సభ్యులుగా కొత్తపల్లి బాల్‌రెడ్డి, కల్వకుంట్ల లక్ష్మణ్‌రావు, అల్లె రాజం, ఎడబోయిన ప్రభాకర్, కోట లింగం, బుక్య విఠల్, జంగంపల్లి గంగరాజుగౌడ్, బండ సత్తయ్య, గరిగంటి రాజనర్సు, మహ్మద్ అజాం, ఉప్పల కృష్ణమూర్తి, వంగ రాజరాంరెడ్డి, భూపతి సురేందర్‌లను నియమిస్తు ఉత్తర్వులు జారిచేశారు. నూతన కమిటి నియమాకానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన జిల్లా వైద్యాధికారి

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ఇద్దరు విద్యార్థులను జిల్లా వైద్యాధికారి వసంత్‌రావు శనివారం పరామ ర్శించారు. కెజిబివి పాఠశాల భవనం పై నుంచి దూకిన విద్యార్థి అశ్విత, బిసి వెల్ఫేర్ హాస్టల్‌లో పాము కాటుకు గురైన రోహిత్‌ను ఆయన పరామర్శించారు. ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితిని స్థానిక వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులకు జిల్లా వైద్యాధికారి వసంత్ రావు సూచించారు.

# జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలకు కొండాపూర్ విద్యార్థులు

మేడిపల్లి, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో ఈ నెల 24నుండి జరిగే క్రీడా పోటీలకు మండలంలోని కొండాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 18మంది విద్యార్థులు కబాడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు సత్తార్ ఖాలీద్ తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన మహర్షిణి, మౌనిక, వైష్ణవి, మేఘన, మహిత, లోకేష్, పవన్, ఆశ్రిత్, సిద్ధార్థ, శరణ్య, త్రివేణి, పార్థసారథి, నిషాంత్, విష్ణువర్ధన్ శ్రీజలను వ్యాయామ ఉపాధ్యాయులు దయాకర్, ఉపాధ్యాయులు ఏపీసీ కమిటీ చైర్మెన్ కె.రాధ విద్యార్థులను అభినందించారు.






## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ తోలి మలి ఉద్యమంలో కీలన పాత్ర పోషించిన నాయకుడు కొండ లక్ష్మన్ బాపుజి అని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. శనివారం కొండ లక్ష్మన్ బాపూజి వర్ధంతి సందర్భంగా బాపూజి జంక్షన్‌లోని విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కోసం మంత్రి పదవి రాజినామ చేసిన మహోన్నత వ్యక్తి మార్గదర్శకుడు అచార్య కొండ లక్ష్మణ్ బాపూజి అని అన్నారు. అన్ని వర్గాల కులాల ఐక్యత కోసం సంక్షేమ కోసం కృషి చేసిన పద్మాశాలి లక్ష్మణ్ బాపూజి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గొలి వెంకటరమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు జిందం చక్రపాణి, గూడురి ప్రవిణ్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సీజనల్ వ్యాదులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సంస్కృతిక సారధి శ్రీదర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సంస్కృతిక శాఖ, జిల్లా పౌరసంబందాల శాఖ అధ్వర్యంలో కళాజాత 34వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. స్వచ్చత పాటించాలని అన్నారు. తడిపోడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనంకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దార్ల కీర్తన శ్రీరాములు రామచంద్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



స్వాతంత్ర సమర యోధుడు, తెలంగాణ ఉద్యమ వీరుడు, మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరూ పయనించాలని అన్నారు. సంఘం అధ్యక్షులు రాపల్లి దేవాంతం, ప్రధాన కార్యదర్శి వనం రమేష్, ఉపాధ్యక్షులు గోష్కి దేవదాస్, శ్రీరాం సుదర్శన్, కోశాధికారి వనం బాలరాజు, సంయుక కార్యదర్శి రాపల్లి అంబదాస్, యూత్ అధ్యక్షులు సుంకి భాస్కర్, సభ్యులు పాల్గొన్నారు.

# పెసరబండ భూమికి.. మసిపూసారు

**మొదటి పేజ తరువాయి...**



పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కొద్ది రోజుల క్రితం హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఇక్కడ పెసరబండ భూమి ప్రజలకే దక్కాలని పోరాటం చేస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత యండి అక్బర్ పాషా, సామాజిక కార్యకర్త గుర్రపు మహేంద్రనాథ్ రాష్ట్ర అధికార యంత్రాగానికి ఇటీవల ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎవరికి సమాచారం ఇవ్వకుండా అధికారులు కబ్జాదారుల కనుసన్నల్లో అక్రమణకు గురైన 467 సర్వే నెంబర్‌లోని 22గుంటల భూమికి బదులు, 654 సర్వే నెంబర్‌లో భూ కొలతలు కొలిసి, పట్టణ ప్రజానికానికి విస్మయానికి గురి చేసారు. జరిగిన సంఘటనపై సామాజిక కార్యకర్త గుర్రపు మహేంద్రనాథ్ జిల్లా కొలతల విభాగం అధికారి ప్రభాకర్‌ను ఫోన్‌లో కొలతల విషయం అడిగగా.. సర్కారు భూమికి.. సరిహద్దులు ఉండవంటు.. గతంలో అధికారులు రెండు సార్లు కొలిసిన కొలతలు పూర్తిగా తప్పని, అధికారులు దాటవేయడం.. పట్టణ ప్రజలను విస్మయానికి గురి చేసింది. 20కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని జిల్లా సర్వే అధికారులు రెండు సార్లు కొలిసి, నక్షలు వేసి, ప్రభుత్వ భూమిగా తేల్చి అప్పటి జమ్మికుంట గ్రామపంచాయితీకి అప్పగించి వెళ్లారు. అనాటి కొలతలు తప్పని, ఈనాటి అధికారులు అనడం.. ఆ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జమ్మికుంట పట్టణంలో 50సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి పట్టణంలో పెసరబండ భూమి ఎక్కడ ఉందో.. వేలు పెట్టి సూటిగా చూపించగలరు. 2017వరకు పెసరబండ సర్కారు భూమిగా రికార్డుల్లో ఉండగా, 2018లో ఒక జిల్లా ఉన్నతాధికారి, జమ్మికుంట తహసీల్దార్ కార్యాలయంలో ఒక డిటి కబ్జాదారులకు అండగా నిలిచి, సర్కారు భూమిని పట్టాభూమిగా మార్చిన వైనం.. తేటతెల్లం చేయాలని హైడ్రాబాద్ పట్టణంలో కొనసాగుతున్న హైడ్రా లాంటి పథకాన్ని కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో జడ్రాగా పథకాన్ని రూపొందించి, జమ్మికుంట పరిధిలో కబ్జాలకు గురైన సుమారు వంద ఎకరాల భూమిని ప్రభుత్వ పరం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన హైడ్రా లాంటి పథకాన్ని ప్రజలు వెయ్యినోళ్ల పొగుడుతున్నారని, జడ్రా ద్వారానే జమ్మికుంటలో ప్రభుత్వ భూములను కాపాడుకునే సమయం అసన్నమైందని ప్రజలు ప్రభుత్వానికి చేతులెత్తి మొక్కుతున్నారు. సర్వే నెంబర్ 467 ధర్మారం రెవెన్యూ గ్రామ కంఠం స్థానిక పోలీస్ క్వాటర్స్ నుండి భూ కొలతలు జరిపితే పెసరబండ భూమి బయటపడుతుందని, దానికి విరుద్దంగా ప్రభుత్వ సర్వే అధికార యంత్రాంగం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం 654 నుండి డిజిటల్ సర్వేలు చేసి, పెసరబండకు మసిపూసారని, ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. 20కోట్ల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయితే.. అధికార పార్టీ నేతలతో పాటు ప్రతిపక్ష పార్టీల రాజకీయ నాయకులు ఈ కబ్జాపై ఎందుకు దృష్టి సారించడంలేదని పట్టణ ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైన ధర్మారం రెవెన్యూ గ్రామకంఠాన్ని ఐఎస్ అధికారి సమక్షంలో నిజానిర్ధారణ కమిటీ వేసి, పెసరబండ భూమిని వెలికితీయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని పట్టణ ప్రజలు చేతులెత్తి మొక్కుతున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సర్వేయర్ మనోజ్, ఆర్ఐ శంకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు పకడ్బందిగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అధికారులకు అదేశించారు. శనివారం జిల్లా సమీకృత కార్యాలయంలో వరి దాన్యం కొనుగోలు పై సమిక్ష సమావేశం సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖరిఫ్ సీజన్ 2024-25 సంవత్సరం ధాన్యం కొనుగోళ్ల ప్రభుత్వ అదేశాల మేరకు ప్రారంభించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో నకల వసతులు కల్పించాలని తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యన్ని క్వింటాలుకు 2320,కామన్ రకానికి 2300 నిర్ణయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 13 మండలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.పిఏసిఎస్,ఐకేపి. వివిద శాఖల అద్వర్యంలో 12 కేంద్రాలు మొత్తం 258 ప్రారంభించకోవం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డిసీఎస్ఓ వసంత లక్ష్మి, జిల్లా మేనేజర్ రజిత, డిఎఒ అఫ్జల్ డిసిఓ రామకృష్ణ,డిఎంఒ ప్రకాష్, అదనపు డిఆర్‌డివో శ్రీనివాస్, డిటివో లక్ష్మన్, అధికారులు పాల్గొన్నారు.



# తిరుపతి లడ్డూ కల్తీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు**

**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త:** తిరుమల లడ్డూ కల్తీ వివాదం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు డిమాండ్ చేశారు.భారత్‌సురక్ష సమితి అధ్వర్యంలో స్థానిక చౌరస్తా వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు.నాయకులు మాట్లాడుతూ తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ సిఎం జగన్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతిన్నారు.ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు,జిల్లా ప్రదాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం,పుప్పాల సత్యనారాయణ,నారెందుల శ్రీనివాస్,రాములు,వేముల సంతోష్,వేముల పోచమల్లు,కట్ట విజయ్,బందారి మల్లికార్జున్,ఎడమల వెంకట్‌రెడ్డి,అడ్డగట్ల పరందం,బోగ దేవన్న,రాపర్తి రవి,సిరిపురం గంగారాం తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిఖని ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎసిపి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రభుత్వ పాఠశాలను శనివారం ఎసిపి మడత రమేష్ సందర్శించారు. గత కొన్ని రోజులుగా ప్రభుత్వ పాఠశాలలో గల వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేస్తూ నష్టపరుస్తుండగా ప్రిన్సిపల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా సందర్శించారు. అనంతరం పిల్లలు, వారి తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. భవిష్యత్‌లో ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని, ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు అందించాలని, ఎవరైనా అక్రమంగా స్కూల్‌లోకి ప్రవేశించి, సామగ్రిని ధ్వంసం చేస్తే చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఆయన వెంట వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ఏర్పాటు

**- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**- చైర్ పర్సన్‌గా ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్‌గా కూర మల్లారెడ్డి**





**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ఏర్పాటయ్యింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన కమిటీపై ఉత్తర్వులుజారీ చేసింది. చైర్ పర్సన్‌గా పెద్దపల్లి పట్టణానికి చెందిన ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్‌గా కాసులపల్లికి చెందిన కూర మల్లారెడ్డిలను నియమించింది. అదేవిధంగా మెంబర్లుగా సోమ చంద్రయ్య, మాదగోని శ్రీనివాస్, కొలిపాక కనకయ్య, వేగోలపు పెద్ద రాజేశం, పిట్టల కొమురయ్య, ఎండి.గౌసేమియా, గోపతి సదానందం, కొల్లూరి రాంచంద్రం, తిప్పారపు ప్రభాకర్, ఎం.సరోత్తం రెడ్డి, ఎల్ల మహేందర్‌లను నియమించింది. తమ నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు చైర్ పర్సన్‌గా ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్‌గా కూర మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇద్దరు స్కూల్ అసిస్టెంట్‌ల సస్పెన్షన్

**- జిల్లా విద్యా శాఖ అధికారి సిహెచ్‌విఎస్ జనార్ధన్ రావు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి జడ్పీహెచ్ఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు స్కూల్ అసిస్టెంట్‌లను సస్పెండ్ చేస్తున్నామని జిల్లా విద్యా శాఖ అధికారి సిహెచ్‌విఎస్ జనార్ధన రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.సదానందం (ఇంగ్లీష్), అబ్దుల్ ఖాదరీ (బయో సైన్స్) అనే స్కూల్ అసిస్టెంట్లను 6వ తరగతి చదువుతున్న బాలికలతో తప్పుగా ప్రవర్తించిన కారణంగా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశామని జిల్లా విద్యా శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

### అవినీతి ఆరోపణల నేపథ్యంలో మంథని బిల్ కలెక్టర్ సస్పెన్షన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అవినీతి ఆరోపణల నేపథ్యంలో మంథని మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రాజును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మంథని పట్టణ నివాస సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ సెప్టెంబర్ 19, 2024న బిల్ కలెక్టర్ రాజు అవినీతికి పాల్పడుతున్నట్లు ఫిర్యాదు చేస్తూ దరఖాస్తు సమర్పించారు. ఇంటి పన్నులు 50వేలు పెండింగ్ ఉన్న నేపథ్యంలో పునఃపరిశీలించి అంశంలో బిల్ కలెక్టర్‌ను ఫిబ్రవరి 2024 నెలలో సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ సంప్రదించగా, 25వేల రూపాయలు చెల్లించాలని చెప్పారని, 14వేల రూపాయల నగదు, ఫోన్ పే ద్వారా 11వేలు చెల్లించిన తరువాత ఇంటి పన్ను రశీదు కోరగా, 647 రూపాయలకు మాత్రమే ఇంటి పన్న రశీదు ఒదించారని ఫిర్యాదులో సయ్యద అఫ్రోజ్ హుస్సేన్ తెలిపారు. సయ్యద్ అఫ్రోజ్ హుస్సేన్ ఫిర్యాదు, అందుబాటులో ఉన్న ఆధారాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ బిల్ కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలని నిర్ణయించారు. సస్పెన్షన్ కాలంలో బిల్ కలెక్టర్ మంథని హెడ్ క్వార్టర్ అనుమతి లేకుండా వదిలి వెళ్లవద్దని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# అల్ఫోర్స్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు





**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 'రెవా రాప్సోడి – 24' పేరుతో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు స్వాగతోత్సవ వేడుకలను నిర్వహించినట్లు కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ ప్రెషర్స్ డే వేడుకలకు అల్ఫోర్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ వి.నరేందర్ రెడ్డి విశిష్ట అతిథిగా, అల్ఫోర్స్ లియో క్లబ్ అడ్వైజర్ కెప్టెన్ లయన్ డా.బి. మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాలని విద్యార్థి దశలోనే నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కఠోర శ్రమతో గమ్యం వైపు అభివృద్ధి చెందేలా ప్రణాళిక రచించుకోవాలని తెలిపారు. జీవితంలో ఉన్నత శిఖరాలని అందుకొని తల్లిదండ్రులకు, కళాశాల కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ క్రియాశీలక విద్య నైపుణ్యాభివృద్ధికి దోహదపడుతాయని విద్యార్థులకు వివరించారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యని ఛాలెంజింగ్‌గా తీసుకోవాలన్నారు. వాటిని అధిగమించేందుకు శాయశక్తులా పోరాడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవానికి బాపూజీ ప్రతీక

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**మానకొండూర్, ప్రభాతవార్త :** వెనుకబడిన తరగతులు, తాడిత పీడితవర్గాల ఆత్మగౌరవానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రతీక అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్థంతి సందర్భంగా శనివారం ఆమహానీయునికి నివాళులర్పిస్తూ శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. బడుగు, బలహీన వర్గాల ఉద్ధరణకు కొండా లక్ష్మణ్‌బాపూజీ చేసి కృషి మరువలేనిదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి,మలి దశల్లో సాగించిన పోరాటాల్లో కొండా లక్ష్మణ్‌బాపూజీ కీలక భూమిక పోషించారని పేర్కొన్నారు. దళిత బహుజన, తెలంగాణ అస్థిత్వ ఉద్యమాలకు ఊపిరి పోసింది కూడా ఆయనేనని, ఆయకొక ఉద్యమ కెరటమని ఎమ్మెల్యే కొనియాడారు. కొండా లక్ష్మణ్‌బాపూజీ ఆశయాల సాధనకు పాటుపడాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. లక్ష్మణ్‌బాపూజీ తెలంగాణ సాధనకు, బడుగుల అభ్యున్నతికి చేసిన కృషిని, ఆయన త్యాగాలను రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు. ఇటీవల హైండ్లూమ్ టెక్నాలజీ యూనివర్సిటీకీ కొండా లక్ష్మణ్‌బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా ఈనెల జరుగనున్న కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈమేరకు సీఎస్ శాంతికుమారికి ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి గుర్తుచేశారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రుల శ్రద్ధ చూపాలి

**జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు**



**మానకొండూర్, ప్రభాతవార్త :** పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి నడవడికపై ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు అన్నారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రతి మూడవ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యా క్రమశిక్షణ అందించవలసిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఏడు గంటల సమయం పాఠశాలలో ఉండగా మిగితా 17గంటల సమయం ఇంటివద్ద తల్లిదండ్రులతోనే ఉంటారని తెలిపారు. ఇంటివద్ద పిల్లలు ఉన్నప్పుడు పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చిన హోంవర్క్ ఏంటని అడగాలని, ఇంటివద్ద తప్పకుండా చదివేలా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని తెలిపారు. పిల్లలు చదువుపై నిర్లక్ష్యం చేసిన, పిల్లల్లో ప్రవర్తన మారిన ఉపాధ్యాయులకు తెలియజేయాలని కోరారు. పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపించేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. దీర్ఘకాలంగా బడికి హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం రాజీవ్‌నగర్ కాలనీ పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రులతో జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపించాలని, మీపిల్లలు మీలాగా కూలిపని చేయకుండా ఉండాలంటే ప్రతిరోజు బడికి పంపించి పిల్లలు ఉన్నత చదువులు చదివినప్పుడే ఆర్థికంగా కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. చదువుకుంటే సమాజం గొప్పగా గౌరవిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాక అధికారి ఎం.మధుసూదనాచారి, జిల్లా సమన్వయకర్త ఇ.ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్

**మెట్పల్లి టౌన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** ఈరోజు మున్సిపల్ కమిషనర్ టీ.మోహన్‌గారు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా పలు వార్డులలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించి తడి చెత్త పొడిచెత్త గురించి ప్రజలకు అవగాహన చేయించినారు. రోడ్డుకు ఇరువైపులా మురికికాలువల పక్కన పెరిగిన పిచ్చి గడ్డిని తొలగింప చేశారు. మరియు మున్సిపల్ కార్యాలయంలో అర్పిలకు తడి చెత్త పొడిచెత్త గురించి అవగాహన చేసి ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ వాడటం వలన జరిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. కమిషనర్ గారు మాట్లాడుతూ మున్సిపల్ ఆటోలకు తడిచెత్త పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలని ప్రజలందరూ సహకరించాలని కోరినారు. చెత్తను రోడ్లపై గాని మురికి కాల్వలో గాని వేయవద్దని మున్సిపల్ ఆటోలకు అంది ఇవ్వాలని కోరినారు. మెట్పల్లి మున్సిపల్ స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపినారు. ప్లాస్టిక్ కవర్ వాడకుండా జ్యూట్ బ్యాగులు వాడాలని తెలిపినారు. ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు. ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు.



పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు మురికి కాలువలు శుభ్రం చేయాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ అశోక్, నిజాం పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి**



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :** కొండా లక్ష్మణ్ బాపూజీ అణగారిని వర్గాల భీష్మ పితామహుడని బలహీన వర్గాలకు బాపూజీ ఆశాజ్యోతి లాగా నిలిచారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసి తొలి తరం ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తిదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి బిజెపి జిల్లా పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించి హైదరాబాద్ సంస్థానపు పోరాట ఉధృత స్వభావాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన ఉద్యమ కెరటం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. నేడు దేశంలోనే అత్యున్నత పారిశ్రామిక ప్రాంతాలుగా విలసిల్లుతున్న హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్లు బాపూజీ దూర దృష్టికి దర్శనికతలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, మాజీ ఎంపీపీ వాసల రమేష్, జిల్లా ప్రధానకార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవరెడ్డి దండు కొమరయ్య, ఎడమ సత్యనారాయణ రెడ్డి, వంగల పవన్, ప్రవీణ్, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, మాసం గణేష్, కైలాస నవీన్, రాజు, సంతోష్, లతోపాటు బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, నాయకురాలు వరాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను త్వరగా పూర్తి చేయాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి**

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** మంథని ముని ్సపల్ పరిధిలోని మహిళల జీవనోపాధిని మెరుగు పర్చేవిధంగా మంత్రి శ్రీధర్‌బాబు సూచనల మేరకు కలెక్టర్ ఆదేశాల ప్రకారం మున్సిపల్ పరిధిలో చేపట్టిన ఇంటింటి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి అన్నారు. శనివారం మంథని మున్సిపల్ కార్యాలయంలో మెప్మా, ఆరీ ్పలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. త్వరగా ఇంటింటి సర్వే పూర్తి అయితే మం త్రి శ్రీధర్‌బాబు సహాయ సహకారాలతో అందరికి ఉపాధి కలిగే విధంగా కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ సూపరిండెంట్ ఎన్ మనోహార్, మెప్మా డిఎంసి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**మహాలక్ష్మి పథకం ప్రొసిడింగ్స్ పంపిణీ...** తెలంగాణ ప్రభుత్వం అభయ హస్తం కార్యక్రమం ద్వార రూ.500లకే ఎల్‌పిజి సిలెండర్ అందించాలనే లక్ష ్యంతో మహాలక్ష్మి పథకం అమలు చేయగా అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌దదుకాల వారిగా ప్రొసీడింగ్ కాపీలను సోమవారం నుండి పంపిణీ చేయటం జరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం మంథని పట్ ్టణంలోని 17,18,19,20,21,23,25,38,42 దుకాణాల్లో ప్రొసిడింగ్స్ అందిస్తారని లబ్ధిదారులు ప్రొసిడింగ్స్ కాపీలను తీసుకోవాలని కోరారు.



# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి.. నివేశస్థలాలు ఇవ్వాలి

## ఉద్యమకారుల ఫోరం నేతలుఆర్డివోకు వినతి పత్రం

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*





తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో అలుపెరగని వీరోచిత పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్ మండలాలలో తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమ నేతలు కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ఎక్కటి సంజీవరెడ్డి, జిల్లా ఫోరం అధ్యక్షులు కనకం కుమారస్వామి, ఆరుకాల వీరేశలింగం, కన్నెబోయిన శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జమ్మికుంటలో ఆర్డివో రమేష్‌బాబుకు వనతి పత్రం సమర్పించగా, స్థానిక తహసిల్దార్ కె కనకయ్యకు ఉద్యమకారులు వేరు వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమనేతలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో పనిచేసిన ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం ప్రభుత్వ ఇస్తామని చెప్పి, ఇప్పటి వరకు ఇవ్వలేదని, వెంటనే అమలు చేయాలని వారు అందజేసిన వినతి పత్రంలో డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన ప్రభుత్వంగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, అమలు చేయడంలో తత్సారం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ప్రభుత్వం అనేక వర్గాలకు పెద్దపీట వేస్తుందని, అలాగే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని పెన్షన్ అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమకారుల ఫోరం తమ వినతిపత్రంలో డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జవ్వాజి కుమార్, ఊకంటి మల్లాచారి, కొమ్ము అశోక్, అన్నం ప్రవీణ్, దబ్బెట రాజు, ఆకుల రాజేందర్, మల్లేష్, మూడెడ్ల కుమార్, కంది దిలీప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బిజిగిరి శ్రీకాంత్, మద్దూరి శంకరయ్య, వాసాల రామస్వామి, రామ్‌చంద్రమౌళి, రజనీకాంత్, ఎర్ర వెంకటేష్‌లతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి స్నేహ సేవా ఫౌండేషన్ ఆర్థిక సాయం

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామంలో ఇటీవల మరణించిన దాసరి బిక్షపతి (45) కుటుంబానికి స్నేహ సేవా ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించింది. స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వేల రూపాయల సమృద్ధి యోజన పథకం కింద అతని ఇద్దరు కుమార్తెల పేర్లపై డిపాజిట్ చేశారు. వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. అదే విధంగా మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ( స్నేహ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు), జనగాని సుమన్ (వర్కింగ్ ప్రెసిడెంట్), మాటూరి రమణాచారి(ముఖ్య సలహాదారు), పాగల నరేందర్ రెడ్డి (అధ్యక్షుడు), తోగరి హనుమయ్య (గౌరవ అధ్యక్షుడు), ప్రసాద్ (దుబాయ్), జనగాని కుమారస్వామి (జాయింట్ సెక్రటరీ), మాదిరెడ్డి సంధ్యా రెడ్డి (ఉపాధ్యక్షురాలు), తొగరి అశోక్, సన్నపు రాంబాబు, సన్నపు సూర్యలు కలిసి 14500 రూపాయలను వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడిగూటి చేరాలు(జాయింట్ సెక్రటరీ), జనగాని రమేష్ - పెండెం ఉమారాణి, సన్నపు పద్మ, మీడియా కో ఆర్డినేటర్ కాతేర్ల క్రాంతి కుమార్, జనగాని అశోక్, యాళ్ళ ఎల్లస్వామి, సన్నపు కళావతి, తొగరి రేఖ, సన్నపు రాజయ్య, సన్నపు సురేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో మానసిక ఆరోగ్యం పై అవగాహన

### మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ప్రహసిత్

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్య అవగాహన పై వర్క్ షాప్ నిర్వహించారు. సైకియాట్రిస్ట్ డా. ప్రహసిత్ విద్యార్థులను ఉద్దేశించి సాధారణ, మానసిక ఆరోగ్య సమస్యలు, అవసరమైన జాగ్రత్తలను వివరించి చెప్పారు. విద్యార్థులు పరీక్ష సంబంధిత ఆందోళన, భయం ఉండకూడదని అన్నారు. ఒత్తిడి నిర్వహణ పద్ధతులు గురించి చెప్పారు. ఎమోషనల్ డిస్ట్రెస్ కోసం కోపింగ్ మెకానిజమ్స్, వృత్తిపరమైన సహాయం కోరడం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. మానసిక ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒత్తిడి లేని పరీక్ష తయారిని ప్రోత్సహించడం జరిగింది. మానసిక క్షేమం పై బహిరంగ చర్చలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ప్రహసిత్, సైకియాట్రిస్ట్, హెచ్ఈవో రవీందర్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, కాలేజీ లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎర్రజెండా బాట పట్టాలి

## -- సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

మార్క్సిజమే ప్రతి సమస్యకు పరిష్కారం అని, సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రతి ఒక్కరు ఎర్రజెండా బాటలో నడవాలని సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జమ్మికుంట హమాలి శాఖ మహాసభ కొండా క్రాంతి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభల ప్రారంభానికి ముఖ్య అతిథిగా సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి హజరై మాట్లాడుతూ.... దేశంలో, రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కనీసం పాలకవర్గ పార్టీలు సమస్యల వైపు కనీసం కన్నెత్తి చూడటం లేదని చెప్పారు. ఎర్రజెండా పార్టీ మాత్రమే ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజల పట్ల నిలబడుతుందని తెలిపారు. సిపిఎం పార్టీ ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చిన ముందు ప్రజల పక్షాన నిలబడుతుందని వివరించారు. సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. సిపిఎం పార్టీ మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని, కావున పార్టీ చేసిన కార్యక్రమాలు, నిర్మాణం సమీక్షించుకోని భవిష్యత్తులో మరింత ముందుకు పోవడం కోసం అనేక చర్చలు మహాసభలో జరుగుతాయని అన్నారు. మహాసభలలో నూతన శాఖ కార్యదర్శిగా కొండ్ర క్రాంతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో పాల్గొన్న నాయకులు సిపిఎం జిల్లా కమిటి సభ్యులు శీలం అశోక్, మండల నాయకులు ముద్దమల్ల కుమార్, రావుల ఓదెలు, శాఖ సభ్యులు సమ్మయ్య, రాజు, శంకర్, ఖలీల్ పాషా, హరీష్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు విచ్చేసారు. బిజెపి మాజీ శాసన సభ్యురాలు బొడిగే శోభక్క, చొప్పదండి నియోజకవర్గం, కరీంనగర్ డిప్యూటి మాజీ మేయర్ గుగ్గిళ్ళ రమేష్, బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నర్సింహ చారి, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, ఉపాధ్యక్షులు మారం ఉపేందర్, పాళోజి రాజేంద్ర ప్రసాద్, పసికంటి వెంకటేష్, ఇల్లేందుల బాలయ్య, విలాసాగర్ బూత్ అధ్యక్షులు పండుగ రమేష్, గొట్ల అయిలయ్య, కందరపు వెంకటేష్, సారంపల్లి రాజు, గంగిపల్లి స్వామి కుమార్, అన్నెమల్ల మోహన్ బాబు, బూత్ అధ్యక్షులు గురిజాల శ్రీనివాస్, బోగోజి గంగాధర్ చారి, బ్రహ్మ ప్రసాద్, కళ్యాణం అనిల్, సూదుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## టిబి రహిత జిల్లాగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

### దండుబోయిన శ్రీనివాస్

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



రాజన్న సిరిసిల్లను టిబి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని టిబి అలెర్ట్ ఇండియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారి దండుబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం బోయినిపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల బోయినిపల్లి, కోరెం ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బందికి టిబి ముక్త్ భారత్ కార్యక్రమం పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రపంచంలోనే అధిక సంఖ్యలో కేసులు మన ఇండియాలోనే నమోదు అవుతున్నాయని, దీని ద్వారా మరణాల సంఖ్య కూడా అధిక సంఖ్యలోనే జరుగుతున్నాయని, టిబి అనే మహమ్మరిని ప్రజల నుంచి దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో 5 జిల్లాలను ఎంపిక చేసిందని, అందులో సిరిసిల్ల జిల్లా కూడా ఒకటని అన్నారు. అయితే టిబి బారిన పడి ఆ వ్యాధిని జయించిన వారిని టిబి ఛాంపియన్ గా గుర్తించి వారికి శిక్షణ నిర్వహించి వారి ద్వారా వ్యాధీ నివారణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డిఆర్ రేణుక, సూపర్‌వైజర్స్ శశి కుమార్, హేమలత, ఏఎన్ఎం ఉషాదేవి, శ్యామల, వసంత, సరిత, మంజుల, వరలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రతీ ఒక్క పద్మశాలి బిడ్డ తెలంగాణ ఉద్యమ పితామహుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు వలస నీలయ్య అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ సమీపాన లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిషలు కృషి చేసి తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసి రాష్ట్ర సాధనే లక్ష్యంగా పోరాడిన మహోన్నత వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్‌హాక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడేపు సుధాకర్, రాష్ట్ర చేనేత వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిపల్లి సదానందం, అడ్‌హాక్ కమిటీ సభ్యులు డివిఎస్ మూర్తి, పెగడ చందు, జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్, సుల్తానాబాద్, పెద్దపల్లి మండలాల అధ్యక్షులు చిప్ప భాస్కర్, గుండా మురళీ, కామణి రాజేశం, కొండి సతీష్ కుమార్, మామిడి కనకరాజు, ఆడేపు శంకరయ్య, కొండబత్తుల మల్లేశం, ఆడేపు కనకయ్య, దిడ్డి సత్యనారాయణ, అడిచెర్ల లక్ష్మణ్, దిడ్డి రాజయ్య, బూర్ల ధనుంజయం తదితరులున్నారు.

# లాభాల వాటాలో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం

**- టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికులకు ప్రకటించిన లాభాల వాటాలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022-23లో 2222 కోట్ల రూపాయల లాభం అర్జించిందని, ప్రభుత ్వం చెప్పిన లెక్కల ప్రకారం 2023-24 సంవత్సరానికి 4,071 కోట్ల రూపాయల నికర లాభం అర్జించిందని, అందులో నుంచి 33శాతం వాటా కార్మికులకు వచ్చినప్పుడు 1550 కోట్ల రూపాయలు చెల్లించాల్సిందని, కానీ కేవలం 796 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించి, 2289 కోట్ల రూపాయలు పక్కన పెట్టడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా వాస్తవాలను ఆలోచించి కార్మికులకు 1550 కోట్ల రూపాయలను లాభాల వాటాగా పంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మాదాసి రామ్మూర్తి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవి,



పోలాడి శ్రీనివాస రావు, వాసర్ల జోసెఫ్, చల్ల రవీందర్ రెడ్డి, బొగ్గుల సాయి, రాజ్‌కుమార్, పల్లె సురేందర , జనగామ మల్లేష్, పులిపాక శంకర్, రొడ్డ సంపత్, సతీష్ తదితరులున్నారు.

# భవనాన్ని తొలగించిన నాలాను వెడల్పు చేయాలి

**- ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపూరి సూర్య**

**- నగర ఇన్‌ఛార్జి కమిషనర్‌కు వినతి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అప్పటి ప్రజల అవసరాల రిత్యా, ఎఫ్‌సి వ్యర్థాలను వదిలేందుకు ఇక్కడ ప్రవహిస్తున్న ప్రధాన నాలా 30 నుంచి 40 ఫీట్ల వెడల్పు ఉండేదని, అయితే ఈ ప్రధాన నాలాను సాయిలీలా బార్ అండ్ రెస్టారెంట్ నిర్మించడానికి ఐదు నుచి 6 పీట్లకు నాలాను కుదించి, ఎలాంటి సెట్ బ్యాక్ వదలకుండా నిర్మించిన భవనాన్ని తొలగించి, నాలాను వెడల్పు చేయాలని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపూరి సూర్య డిమాండ్ చేశారు. ఈ మేరకు రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్‌కు ఆయన శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన నాలాను కబ్జా చేసి నిర్మించిన సాయి లీలా బార్ అండ్ రెస్టారెంట్ భవన యాజమా నులపై చర్యలు తీసుకోవాలని, నాలాపై నిర్మించిన భవనాన్ని వెంటనే



తొలగించాలని డిమాండ్ చేశారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన నాలాను సర్వే చేసి బఫర్ జోన్ మార్కింగ్ చేయాలని కోరారు. ఇప్పటికే ఓ వైపు సింగరేణి స్థలాన్ని కబ్జా చేసిన సాయి లీలా బార్ అండ్ రెస్టారెంట్ వారు మున్సిపల్ నాలాను సైతం వాడుకుంటూ అధికారులను, ప్రభుత్వ సంస్థలను లెక్క కట్టకుండా డబ్బు మదంతో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూర్య కోరారు. వినతి ఇచ్చిన వారిలో ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి ఆసాల నవీన్ ఉన్నారు.

# బ్లాక్ డేను కార్మిక వర్గం విజయవంతం చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

డిసెంబర్ 23న దేశ వ్యాప్తంగా జరిగే బ్లాక్ డేను కార్మిక వర్గం ఐక్యంగా విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం పిలుపునిచ్చారు. గోదావరిఖనిలో పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల జిల్లాల ఐఎఫ్‌టియు ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అత్యంత నివాంక సంఘాల కార్మిక చట్టాలను కాలరాస్తున్నదని, నిరంకుశంగా ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించిన లేబర్ కోడ్లను బలవంతంగా అమలు చేసేందుకు సిద్ధమవుతుందని, లేబర్ కోడ్‌ల రద్దుకై ఐక్యంగా ఉద్యమించాలని, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు జూపాక శ్రీనివాస్, తోకల రమేష్, జాడి దేవరాజ్, జిందం రాంప్రసాద్, ఆడేపు శంకర్, మార్త రాములు, ఇనుగాల రాజేశ్వర్, కలువల రాయమల్లు, భీమయ్య, తూళ్ల శంకర్, గొల్లపల్లి చంద్రయ్య తదితరులున్నారు.



# 17 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

మెడికల్ ఇన్‌వాలిడేషన్, ఎన్‌సిడబ్ల్యూఎ ఉద్యోగుల డిపెండెంట్లు 17 మందికి సింగరేణి యాజమాన్యం ద్వారా కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు జారీ కాగా, సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జిఎం డి.లలిత్ కుమార్ చేతుల మీదుగా శనివారం ఉత్తర్వులను డిపెండెంట్లకు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ వీరికి ఆర్జీ 1 ఏరియాలో పోస్టింగ్ ఇచ్చినట్లు తెలిపారు. నూతనంగా జాయిన్ కాబోతున్న ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మెనేజర్ కిరణ్ బాబు, సిఎంఓఎఐ జాయింట్ సెక్రటరీ రావుల దామోదర్, ఎఐటియుసి ప్రతినిధి రాజు, పర్సనల్ మెనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, ఇతర అధికారులున్నారు.



## పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలు


జూలపల్లి,ప్రభాతవార్త :



తెలంగాణ పోరాట యోధుడు పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి పురస్కరించుకొని జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున శ్రీ మార్కండేయ స్వామి ఆలయ ఆవరణలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చాలా చురుగ్గా పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి కూలడం పట్ల పంట పొలాలకు వెళ్లే రైతులకు తీవ్ర అంతరాయం

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన ఎస్ఆర్ఎస్పిడి 83 ఉప కాలువ రాగిపాడు విద్యుత్ ఉపకేంద్రం సమీపంలో శుక్రవారం రోజున 1975 లో కురిక్యాల మోహన్‌రావు నిర్మించిన బ్రిడ్జి నిర్మాణం కూలడంతో పొలాలకు వెళుతున్న రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారుగా 150 ఎకరాల విస్తీర్ణం భూములు ఉన్నావని ఆయా కట్టు రైతులు 40 మంది ఉన్నట్లు రైతులు,గ్రామస్థులు తెలిపారు. ఈ బ్రిడ్జి కూలడంతో తిరిగి 4 కిలోమీటర్ల దూరం నుండి వెళ్ళవలసి వస్తుందని రైతులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. త్వరగా సంబంధిత శాఖ అధికారులు,స్థానిక నాయకులు చొరవ తీసుకొని ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి రైతులకు అంతాయం కలగకుండా చూడాలని కుమ్మరికుంట గ్రామ రైతులు కోరుతున్నారు.

# ప్రగతి నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ప్రగతి నగర్‌లో మాజీ కార్పొరేటర్ సొమారపు లావణ్య, రామగుండం లయన్స్ క్లబ్ ఆఫ్ మగువ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భండా డాక్టర్లు వనజ రాపోలు, డాక్టర్ లక్ష్మి వాణి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొమారపు లావణ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మగువ సెక్రటరీ బీనాసింగ్, ట్రెజరర్ పద్మ, లయన్స్ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలున్నారు.

## జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిహెచ్‌వోకు ఘనంగా సన్మానం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారిగా డాక్టర్ ఎస్ఎల్ మనోహర్ పదోన్నతి పదవి బాధ్యతలు చేపట్టినందున జగిత్యాల జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ ఆధ్వర్యంలో శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారిగా డా. బి. నరేష్, జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. రాజేంధర్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ డా. మనీషా పటేల్, సభ్యులు డా. శ్రీనివాస్, డా. సంతోష్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకార్యకర్తల చిరకాల డిమాండ్లను పరిష్కరించాలి

కమలాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి మద్ధతు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శనివారం కమలాపూర్ మండల తహశీల్దార్ సురేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా చైర్మన్ కనక కుమారస్వామి మాట్లాడుతూ.... ఆరెళ్లుగా నిరంతర పోరాటం చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్లను తమ మ్యానిఫెస్టోలో చేర్చిందని, దీనికి ఫోరం నిర్విరామ ప్రయత్నాలే కారణమని కొనియాడారు. ఉద్యమకారులపై ఎఫ్ఐఆర్ లు, నాన్ ఎఫ్ఐఆర్ లను ఉపసంహరించుకోవడం, కార్యకర్తలకు జిల్లా కేంద్రాల్లో వారి గౌరవాన్ని గౌరవిస్తూ భూమి కేటాయింపు, వారి సమస్యల పరిష్కారానికి కొత్త కమిటి ఏర్పాటు చేయాలనే డిమాండ్లను ఆరు కోరారు. తెలంగాణ ఉద్యమకారులను సన్మానించేందుకు ఫోరం సెప్టెంబర్ 27న ఒక కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, శ్రీధర్ బాబు, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు ఐక్యంగా రావాలని ఫోరం కోరింది.

## కక్షదారులు లోక్ ఆదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

-- జమ్మికుంట సిఐ వరగంటి రవి

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట సిఐ వరగంటి రవి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కోర్టులలో సెప్టెంబర్ 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు, కక్షదారులు కోర్టులలో పరిష్కారం కాకుండా పెండింగ్ లో ఉన్న కేసులను జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందని ఆయన తెలిపారు. కక్షదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిఐ కోరారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముందుండాలి

మల్యాల, ప్రభాత వార్త:

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గంలో మల్యాల మండలం ముందుండాలని మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ అన్నారు. శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపి బండి సంజయ్ గెలుపునకు కృషి చేసి ఎంత మెజార్టీ ఇప్పించారో అదే స్ఫూర్తితో పార్టీ సభ్యత్వ నమోదులో మండలం మొదటి స్థానంలో నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్ కుమార్, బలవంతపూర్ మాజీ ఎంపిటిసి సంఘని రవి, మండల పార్టీ నాయకులు గాజుల మల్లేశం, కెల్లెటి రమేష్, వాసాల రమేష్, గుగ్గిల రమేష్, పెరక శ్రావణ్ పాల్గొన్నారు.

## బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన సామాజికవేత్త కొండా లక్ష్మణ్ బాపూజీ

-- జాతీయ బిసి సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ఇంగిలే రామారావు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** అణగారిన బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన సామాజికవేత్త కొండా లక్ష్మణ్ బాపూజీ అని జాతీయ బిసి సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ఇంగిలే రామారావు అన్నారు. జమ్మికుంట పట్టణంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ఇంగిలే రామారావు మాట్లాడుతూ... తన జీవితాంతం బడుగు, బలహీన వర్గాల కోసం పాటు పడిన ప్రముఖ సామాజికవేత్త స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త, స్వాతంత్ర్య సమం॔యోధులు అని ఆయన సేవలను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఎండి. సలీం, రమేష్, మల్లేష్, అశోక్, మహేందర్, సమ్మయ్య, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం వద్ద బోరు మోటార్ ప్రారంభం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలోని చీకటి తోట శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద బోర్‌వెల్ మోటార్ ను ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సాగర్ రెడ్డిని స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌సాగర్ రెడ్డి మాట్లాడుతూ... చీకటి తోట శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు తన సొంత ఖర్చులతో బోర్‌వెల్ మోటార్ బహుకరించగా ఆలయం వద్ద శనివారం ప్రారంభం చేసుకోవడం జరిగిందని బోర్‌వెల్ ను ఇచ్చినందుకు ఎమ్మెల్యే విజ్జన్న కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వారన్నారు. అనంతరం పెద్దపల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ గా నియమితులైన గోపతి సదానందం ను కాంగ్రెస్ నాయకులు తన మిత్రులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, మాజీ ఎంపిటిసి శంకర్, కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, అల్లం సతీష్, గోపతి సదానందం, గడిగొప్పుల సంతోష్, నాగపురి పిట్టల నరసింగం, రాపల్లి రాజయ్య, మీనుగు సంతోష్, నాయకులు, భక్తులు ఉన్నారు.

## వరి పంటలలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు పిచికారి చేయాలి

-- ఏవో బి. భాస్కర్



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని ఓదెల, కొలనూర్, గోపరపల్లి గ్రామాల్లో శనివారం మండల వ్యవసాయ అధికారి బి. భాస్కర్ వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రస్తుత పరిస్థితుల్లో వరి పంటలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు సోకినట్లు తెలిపారు. తెగులు నివారణకు కాపర్ హైడ్రాక్సైడ్ ఎకరాకు 400 గ్రాములు, లేదా స్ట్రెప్టోసైక్లిన్ సల్ఫేట్ 60 గ్రాముల మందులను పిచికారి చేయాలని అన్నారు. నత్రజని ఎరువుల అవసరం బట్టి తగ్గించుకోవాలని అన్నారు. రైతు సోదరులు అగ్గి తెగులును గమనించినట్లయితే ట్రై సైక్లోజోల్ అనే మందును పిచికారి చేయాలని అన్నారు. రైతులకు మరింత వ్యవసాయ సమాచారం కొరకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు సంధ్య, రాకేష్, రైతులు పాల్గొన్నారు.

## విభాగ్ స్థాయి గణిత, విజ్ఞాన మేళాలో మండల విద్యార్థికి మొదటి బహుమతి

వీణవంక, ప్రభాత వార్త:



శ్రీ సరస్వతి శిశు మందిరం కోరుట్ల పాఠశాలలో జరిగిన విభాగ్ స్థాయి గణిత, విజ్ఞాన మేళా (సిద్ధిపేట, జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలు) కార్యక్రమంలో డాక్టర్ వేముల రవి కిరణ్ అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ... ఇలాంటి పాఠశాలలో చదువుతో పాటు సంస్కారం నేర్పుతూ నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీ పెరుగుతున్నందున వాటికి అనుకూలంగా సైన్స్, గణిత విజ్ఞాన మేళా నిర్వహించడం గొప్ప విషయమని, సదాచారం బోధిస్తూ పిల్లలకు మంచి విలువలు నేర్పుతూ ఉత్తమ పౌరులుగా తీర్ధిదిద్దుతున్నారని ఆచార్య బృందాన్ని అభినందించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల వీణవంక విద్యార్థి రాజోజుల ఆదిత్య చారికి నూతన ఆవిష్కరణలో మొదటి బహుమతి అందజేశారు.

## నకిలీ బియ్యం బ్రాండ్ పై పోలీస్ ఉక్కుపాదం



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడకు చెందిన ఇద్దరు వ్యక్తులను వంగపల్లి గ్రామస్థులు పట్టుకున్నారు. జెఎస్ఆర్ రైస్ అనే నకిలీ బ్రాండ్ తో సబ్సిడీ వియ్యాన్ని విక్రయిస్తున్నారు. నిందితులు కావిరి వెంకటేశ్వర్లు (38), వేముల వెంకటేశ్వర్లు (33) లు వివిధ గ్రామాలలో పిడిఎస్ బియ్యం సేకరించి వాటిని సన్న బియ్యంగా చేసి జై శ్రీరాం రైస్ (జెఎస్ఆర్) పేరుతో 25 కిలోల సంచులలో నింపి స్కూటి వాహనం పై తిరుగుతూ గ్రామాలలో అమ్ముతున్నారు. గ్రామ ప్రజలు ఈ మోసాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఆ వ్యక్తులను అదుపులోకి తీసుకోని సుమారు 3 క్వింటాళ్ల బియ్యం, స్కూటిని తీసుకున్నారు. ఇద్దరి పై కేసు నమోదు చేసిన పోలీసులు బియ్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ హరికృష్ణ మాట్లాడుతూ.... మండల ప్రజలు ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని, ప్రజలను హెచ్చరించారు.

# రూ.28 లక్షలతో సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలు

**- మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి**

వేములవాడ, ప్రభాతవార్త.

అక్టోబర్ 8వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకలకు వేములవాడ మున్సిపల్ సిద్ధమవుతోంది. మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మాధవి అధ్యక్షతన శనివారం సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 28లక్షల రూపాయలతో సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్‌లోని అన్ని వార్డులలో బతుకమ్మ, దసరా పండుగలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. చెత్తా చెదారాన్ని తొలగించి, లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తామని




అన్నారు. గతంలో కంటే ఈసారి అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తదితరులున్నారు




## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తారని అన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి తెలంగాణ ప్రభుత్వం గౌరవ ప్రదంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి ఘన నివాళి అర్పించారని పేర్కొన్నారు.

# ఓదెలను ఆదర్శ గ్రామపంచాయతీగా ప్రకటించాలని కలెక్టర్ కు వినతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి తో పాటు ప్రతినిధుల బృందం ఓదెల మేజర్ గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా ప్రకటించాలని, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష (ఐఏఎస్) కు జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య కు, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ప్రమోద్ కుమార్ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి భీష్మచారి మాట్లాడుతూ.... సదాశయ ఫౌండేషన్ గత 16 సంవత్సరాలుగా (2008 నుండి) అవయవ, శరీర, నేత్రదానాలపై చేస్తున్న కృషిని ప్రోత్సహిస్తూ తగిన సహకారం అందించాలని 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా నేత్ర సేకరణ చేయుటకు 108 సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని, అవయవ దానాన్ని చట్టంగా చేసిన శ్రీలంక, ఫ్రాన్స్, ఆస్ట్రియా, స్పెయిన్, బ్రెజిల్ స్ఫూర్తితో, ఓదెలలో మరణించిన ప్రతి వ్యక్తి నేత్రదానం చేసే విధంగా గ్రామపంచాయతీ తీర్మాణం చేయడం ఆదర్శంగా తీసుకోని, ఓదెల గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా ప్రకటించాలని, పెద్దపల్లి జిల్లాలో ఓదెల మారుమూల మండలం అయినా 190 వరకు నేత్ర, అవయవ, శరీర దానం చేసిన ఆదర్శంతో ఆదర్శ గ్రామపంచాయతీ ప్రకటించాలని, ఓదెల గ్రామ పంచాయతీ, సదాశయ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ, గుడ్డ సంచుల పంపిణీ, చెట్లు నాటే కార్యక్రమం, రక్తదాన శిబిరాలు నిర్వహించి సమాజహితం కోరి కృషి చేస్తున్నందుకు ఉత్తమ గ్రామపంచాయతీ గా ప్రటించాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తో పాటు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ మేరుగు భీష్మాచారి, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మేరుగు సారంగం, డాక్టర్ కోంద్ర వేణు, క్యాతం మల్లేశం, నిఖిల్ పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ పాఠశాలలో హిందీ బాషా దినోత్సవం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం హిందీ బాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ వ్యాకరణంకు సంబంధించిన వర్కింగ్ మోడల్స్‌ను వివరించారు. విద్యార్థులకు వ్యాస రచన, స్పీచెస్, డ్రాయింగ్, పోస్టర్ మేకింగ్ క్విజ్ పోటీలు, పాటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జితేందర్, హిందీ ఉపాధ్యాయులు ఈగ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమ కిరీటం, స్వాతంత్ర సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో వర్ధంతిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు పులి సత్యం, బత్తుల వసంత రావు, నగేష్, పద్మశాలి సంఘం నాయకులు చిలక దేవరాజం, నడిగడ్డ సత్యం, నల్ల లక్ష్మణ్, అడ్డగట్ల శంకర్ తదితరులున్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరగగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తో పాటు డాక్టర్ భీష్మాచారి, మేరుగు సారంగం, క్యాతం రాజేంద్ర ప్రసాద్, క్యాతం శ్రీనివాస్, తుమ్మ మధు, మల్లేశం, నాగభూషణం, వేణుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గణపతి దేవాలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :



సంకష్టహర చతుర్థి పర్వదినం సందర్భంగా శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన గణపతి దేవాలయంలో శనివారం అర్చకులు,వేద పండితులు ఉపనిషత్తులతో అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి లక్ష్మీసూక్తం, మన్య సూక్తంతో అభిషేకం, ఆయుష్య హోమం, హారతి, మంత్రపుష్పం, తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో పాటు స్థానిక భక్తులు గణపతి ఆలయంతో పాటు రామలింగేశ్వరస్వామి, శ్రీలక్ష్మీనరసింహస్వామివార్లను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి చరిత్రలోనే అధికంగా 33శాతం లాభాల వాటా

**- కాంట్రాక్టు కార్మికులకు వాటా చెల్లించడం చారిత్రాత్మకం**

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి చరిత్రలోనే ఈసారి కార్మికులకు అధికంగా 33శాతం లాభాల వాటాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని ఐఎన్‌టియుసి నాయకులు అన్నారు. యూనియన్ సింగరేణి ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు కొత్త సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఓసిపి 3 కృషి భవన్‌లో శనివారం ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. 2023-24లో సింగరేణి కార్మికులకు 2412 కోట్ల రూపాయల లాభంలో 33శాతం 799 కోట్ల రూపాయలను లాభాల వాటా ప్రకటించడం జరిగిందని, దానిలో 41387 ఉద్యోగులకు సగటున 1.90లక్షల రూపాయలు వస్తాయని, గతం కంటే ఈ సారి ప్రతీ కార్మికునికి20వేల రూపా యలు ఎక్కువ రావడం సంతోషక రమని అన్నారు. అదేవిధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా దసరా కానుకగా లాభాల్లో వాటాగా 5వేల రూపాయలు చెల్లిం చడం చారిత్రాత్మ కమని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌లకు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.అక్రమ్, ఐరెడ్డి సంపత్ రెడ్డి, భీముని సత్యనారాయణ, చిలుముల అవినాష్, తోకల సమ్మయ్య, జనార్ధన్ రెడ్డి, పెగడపల్లి శ్రీనివాస్, శ్రీధర్, సంపత్, కళ్లేపల్లి రాజేందర్, క్యాసెట్ శ్రీనివాస్, ఊషణ రవి తదితరులున్నారు.



# గుంజపడుగులో పోలీసుల కార్డెన్‌సెర్చ్

**- సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలకు చలాన్లు**

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం గుంజపడుగు గ్రామంలో శనివారం మంథని సిఐ రాజు ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రామగుండం కమీషనర్ శ్రీనివాసులు ఆదేశాలకు కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించిన పోలీసులు గ్రామంలో సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న ద్విచక్ర వాహనాలకు చలాన్లువిధించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంథని సిఐ రాజు మాట్లాడుతూ యువత గంజాయి మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. గ్రామంలో గంజాయి, మత్తు పదార్థాలు ఎవరైనవి క్రయించినను సేవించినను వారి వివరాలు పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులకు సూచించారు. అదేవిధంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపైన కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. పోటీ పరీక్షలకు సిద్ధమతున్న విద్యార్థులు ఎటువంటి గొడవల్లో తలదూర్చ కూడదని వారికి సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలపైన యువతకు అవగాహన కల్పించారు. తెలియని నంబర్ నుండి కాల్స్ గాని మెసేజ్‌లు గాని వచ్చి మిమ్మల్ని ప్రలోభాలకు గురిచేసిన వెంటనే మీరు 1930 కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియా వేదిక చేసుకుని ఎవరైన అనుచిత పోస్టులు పెట్టిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా గ్రామంలో అసాంఘిక చర్యలకు ఎవరైన పాల్పడినను వదిలిపెట్టేది లేదన్నారు. ఎటువంటి సమాచారం తెలిసినా 100 డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్సై రమేష్, ముత్తారం ఎస్సై నరేష్, రామగిరి ఎస్సై చంద్రకుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నాం

**- యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్**

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ఐటి పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు గురించి అసత్య ఆరోపణ చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ల నాగరాజు పేర్కొన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేరుల సమావేశంలో వారు మాట్లాడారు. వసూళ్లకు పాల్పడుతూ తప్పు చేసిన ఎంతటి వ్యక్తి అయినా ఉపేక్షించేది లేదని చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని వారు పేర్కొన్నారు. అవినీతి అక్రమ వసూళ్లకు హత్యలకు మారుపేరు పుట్ట మధు అని గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు తప్పుచేసిన వారిపైన ఎందుకు కేసులు పెట్టలేదన్నారు. అదేవిధంగా అభివృద్ధి గురించి నిరంతరం పాటుపడే తమ నాయకున్ని విమర్శిస్తే చూస్తు ఊరుకునేది లేదని వారు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా డిసిసి కార్యదర్శి నర్సింగరావు, బిసి సెల్ జిలా ఉపాధ్యక్షుడు పర్శవేన మోహన్‌యాదవ్,




ఆజీంఖాన్, సాదుల శ్రీకాంత్, ఎరుకల సురేష్, మంథని సురేష్, సదవలి, పోరండ్ల రంజిత్, ఎరుకల మోహన్‌సాయి, ఆర్ల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంపల్లి పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం అమ్మకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లులకు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. కష్టపడి చదువుకొని కని, పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు వచ్చేలా విద్యార్థులు బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకొని, వారి రుణం తీర్చుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. అనంతరం పిటిఎ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొనగా, ఎఫ్ఎ 1 టెస్ట్ ఫలితాలను సమీక్షించారు. గైర్హాజరవుతున్న విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చి పాఠశాలకు రెగ్యూలర్‌గా హాజరు కావాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు అంటువ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థులను సెల్‌ఫోన్స్‌కు దూరంగా ఉంచాలని, విద్యార్థులను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు ఓ కంట కనిపెడుతూ వారి నడవడికను గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి. రాం బాబు, ఉపాధ్యాయులు మల్లయ్య, సునీల్ కుమార్, రాజేశ్వర్, శైలజ తదితరులున్నారు.



## సంక్షేమ భవన్ ముట్టడిని జయప్రదం చేయండి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 23న చేపట్టే హైదరాబాద్ సంక్షేమ భవన్ ముట్టడిని విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి అశోక్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో సంక్షేమ భవన్ ముట్టడి కార్యక్రమ కరపత్రాన్ని శనివారం ఆయన ఆవిష్కరించారు. జిల్లాలో సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యలు పేరుకుపోయాయని, హాస్టల్ వార్డెన్ల నిర్వహణ లోపం తీవ్రంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించిన సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించి, మౌళిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మొదుంపల్లి శ్రావణ్, నాయకులు కుమ్మరి నవీన్, గద్దల శేఖర్, అశోక్, రమేష్ తదితరులున్నారు.

## స్వచ్ఛతా హీ సేవాపై అవగాహన కార్యక్రమాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో విద్యార్థినీ విద్యార్థులతో రన్ నిర్వహించారు.నగర పాలక సంస్థ సెక్రటరీ రాజు, హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మధుకర్, కళాశాల ప్రిన్సిపల్ జైకిషన్ ఓజా, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి కో ఆర్డినేటర్లు కిరణ్మయి, నరేష్, అజయ్‌తోపాటు అధ్యాపకులున్నారు.

## పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఈర్ల స్వరూప

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి వేసే మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఈర్ల స్వరూపను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా కూర మల్లారెడ్డి,కొమ్ము కరుణాకర్, సోమ చంద్రయ్య,మాడగొని శ్రీనివాస్,కొలిపాక కనకయ్య,వేగోళం పెద్ద రాజేశం,పిట్టల కొమురయ్య,ఎండి గౌస్మియా, భూపతి, సదానందం,రామచంద్రం తిప్పారపు ప్రభాకర్,సర్వోత్తమరెడ్డి,ఎడ్ల మహేందర్‌లను నియమించారు. తమ నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు చైర్‌పర్సన్ స్వరూపతోపాటు పాలకమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే సహకారంతో వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేస్తామన్నారు.

# మంథని వార్త

## నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

**- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలానికి మెడికల్ హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు కోసం 20లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినందుకు గాను రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సహకరించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుకు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. మంథని నియోజక వర్గ అభివృద్ధికి శ్రీపాద కుటుంబ అహర్నిషలు కృషి చేస్తుందని, ముత్తారం మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నందుకు మండల ప్రజల పక్షాన మరోమారు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమే

**- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం**

**- బదిలీపై వెళ్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

ముత్తారం, ప్రభాతవార్త.



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. ఇటీవల బదిలీ అయిన మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను శనివారం మోడల్ స్కూల్ ఆవరణలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎక్కడ పని చేసి అంకిత భావంతో పని చేస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసే విధంగా కృషి చేయాలని అన్నారు. దరియాపూర్ మోడల్ స్కూల్‌లో పని చేసిన ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వారి సేవలను అభినందిస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్‌తోపాటు తదితరులున్నారు.

## డిహెచ్‌పిఎస్ జిల్లా కన్వీనర్‌గా మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్‌గా మద్దెల దినేష్ నియమితులయ్యారు. డిహెచ్‌పిఎస్ జిల్లా సమావేశం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ హాజరై మాట్లాడారు. అనంతరం గోదావరిఖనికి చెందిన మద్దెల దినేష్‌ను డిహెచ్‌పిఎస్ జిల్లా కన్వీనర్‌గా, పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన బండారి సదానందంను కో కన్వీనర్‌గా నియమించారు. నియమితులైన మద్దెల దినేష్ మాట్లాడుతూ ప్రైవేట్ రంగాల్లో దళితులకు రిజర్వేషన్ కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలని, అంబేద్కర్ అభయ హస్తం పథకం ప్రారంభించాలని, సమస్యల పరిష్కారం కోసం డిహెచ్‌పిఎస్ పక్షాన తన సాయశక్తుల కృషి చేస్తానని దినేష్ అన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్బంగా జగిత్యాల బిసి సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ గాంధీ,స్వతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్లో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి బిసి సంక్షేమం సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ సాధనే కొండా లక్ష్మణ్‌బాపూజీకి మనమిచ్చే ఘననివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,బిసి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ తిరుపురం రాంచందర్,బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్‌కుమార్,బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారిశెట్టి సూర్యప్రకాష్,బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి,బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యాక్షుడు రాపర్తి రవి,యూత్ కో ఆర్డినేటర్ హృసికేష్,ముద్దం గంగారెడ్డి,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసమే సహకార సంఘాలు

ధర్మపురి,ప్రభాతవార్త :



రైతుల సంక్షేమం కోసమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పనిచేయడం జరుగుతుందని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు.ఈ సమావేశంలో సంఘం యొక్క లావాదేవీలు ఆస్తి అప్పుల గురించి చర్చించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగుకోసం తీసుకున్న రుణాలను సద్వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎల్లాగౌడ్,లింగన్న,లక్ష్మి,రమేష్,అశోక్,రవి,రాజు,రత్నం,సిఈవో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

వెల్గటూర్,ప్రభాతవార్త :



వెల్గటూర్ మండలం పాషిగామ ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు సేవలందించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు శనివారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులుగా రెండున్నరేళ్లపాటు పనిచేసిన యాదలక్ష్మి,13 ఏళ్ల పాటు ఉపాధ్యాయురాలిగా పనిచేసిన చంద్రకళను ఘనంగా సన్మానించారు.విద్యార్థుల అభ్యున్నతి కోసం వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల ప్రగతి,హాజరు,మౌలిక వసతుల కల్పన తదితర అంశాల గురించి చర్చించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్‌కుమార్,ఉపాధ్యాయుడు చిప్ప మహేష్,సిఆర్పీ వైద్య వెంకటేశ్వర్లు,ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గుండ మంజుల,ఎస్ఎంసి మాజీ చైర్మన్ లత,అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి,నాయకులు గోపతి నరేష్,శ్రీధర్,నాగరాజు,కంటెం ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## డిజిఎం పర్సనల్‌ను సన్మానించిన ఐఎన్‌టియుసి నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పదోన్నతితో సింగరేణి ఆర్జీ 2 ఏరియా డిజిఎం పర్సనల్‌గా కొనసాగుతున్న అనిల్ కుమార్‌ను ఐఎన్‌టియుసి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎస్‌కె అక్బర్ అలీ, జనరల్ సెక్రెటరీ ఎండి.అక్రమ్, ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ సదానందం, జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాస్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఐరెడ్డి సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథం గౌడ్, చిలుముల అవినాష్, అనంత రాములు, మసూద్ అలీ, ఎ.రాజమల్లు, జగదీష్, జాన్, ప్రవీణ్, సురేష్, అనిల్, వి.రవీందర్, రవీందర్, మొగిలి, మల్లేష్, రాజ్‌కుమార్, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

## జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారికి సన్మానం

జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారిగా డాక్టర్ ఎస్ఎల్ మనోహర్ పదోన్నతి పదవి బాధ్యతలు చేపట్టినందుకు తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా తరపున శనివారం లక్ష్మి నరసింహస్వామి మెమోంటోతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్,ఉపాధ్యక్షులు గరిగంటి రవి,కార్యదర్శి నాగేందర్‌రెడ్డి,కోశాధికారి గణేష్,ఇతర సంఘ సభ్యులు రాష్ట్ర సంఘ నాయకులు ఎలిగేటి రవీందర్,ఆనందం రాజకుమార్,జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్,కార్యాలయపు పర్యవేక్షకులు అశోక్ కుమార్,సీనియర్ అసిస్టెంట్లు సంతోష్‌కుమార్,శైలజ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగూడెం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఉమ్మడి సమావేశం

భీమారం,ప్రభాతవార్త :

భీమారం మండలం మన్నెగూడెం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల ఆవరణలో శనివారం రోజున ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఉమ్మడి సమావేశం నిర్వహిం చడం జరిగింది.ఇట్టి సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో వివిధ అంశాలపై చర్చించడం జరిగింది.విద్యార్థుల ప్రగతి,హాజరు శాతం గురించి,అలాగే సీజనల్ వ్యాధులు,పరిసరాల శుభ్రత అంశం గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది.ఈ పాఠశాల ప్రదానోపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దులూరి కస్తూరి,పాఠశాల ఉపాధ్యాయులు హరికృష్ణ, లక్ష్మి నారాయణ, బాలకిషన్,సయీద్ పాషా,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## బీర్‌పూర్ శ్రీలక్ష్మి నరసింహస్వామి హుండీ ఆదాయం రూ.4,48,405లు

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మినరసింహస్వామి వారి దేవస్థానం హుండీలు అన్ని విప్పి శనివారం రోజున లెక్కింపులు నిర్వహించగా మొత్తం ఆదాయం 4,48,405/- వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యా జిల్లా పరిశీలకులు ఎం.రాజమౌళి,ధర్మపురి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,దేవస్థానం మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు ఎ.స్మార్ట్,బీర్‌పూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిబ్బంది,పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది ముత్తయ్య,దేవస్థానం ప్రధాన అర్చకులు వొద్దిపాటి సంతోష్ కుమారాచార్యులు, మధుకుమార్ ఆచార్యులు,బీర్‌పూర్ గ్రామ పంచాయతీ మాజీ సభ్యులు బైరవేణి సత్యనారాయణగౌడ్,తిరుమల సేవ గ్రూప్ ఇంచార్జీ ఎ.రవీందర్,ఆలయ సిబ్బంది ఎల్ల వెంకటేష్,సభ్యులు భక్తులు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని శనివారం నిర్వహించారు. మార్కండేయకాలనీలోని లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి సంఘం అధ్యక్షులు బండి రాజమల్లు, ప్రధాన కార్యదర్శి బూర్ల దామోదర్‌లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ జాతిపిత, పద్మశాలి ముద్దుబిడ్డ, తొలి దశ, మలి దశ ఉద్యమంలో పాల్గొన్న గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్క పద్మశాలి బిడ్డ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నల్‌దాస్ శ్రీనివాస్, వడ్డెపల్లి దినేష్, మాటేటి మౌనిక, వేముల రజిత, ప్రవంతి, మాటేటి సతీష్, బొద్దుల వేణు, సిరిపురం మాణిక్యం, సుంక లక్ష్మీరాజం, సిరిపురం నర్సయ్య, అనుమ సత్యనారాయణ, గోషిక సత్యం, కానుగంటి నారాయణ, కొండా రమేష్, గుండేటి ప్రభాకర్, ఉడుత శ్రీనివాస్ తదితరులున్నారు.

## 27న జరిగే సన్మాన సభను జయప్రదం చేయండి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 27న హైదరాబాద్ హరిహర కళ్యాణభవన్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమాన్ని ఉద్యమకారులు, కళాకారులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆయన మాట్లాడారు. ఉద్యమకారుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని, ఎన్నికల సమయంలో వేల మంది ఉద్యమకారులు కాంగ్రెస్‌లో చేరి పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కృషి చేశారని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి మీదనే ఉద్యమకారులు అందరూ ఆశలు పెట్టుకున్నారని, వెంటనే ప్రభుత్వం ఉద్యమకారులను గురించి ఆలోచించి, వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ నెల 27న శుక్రవారం జరిగే ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూనె రాజేశం, టంద్రా రాజేశం, కుమార్, శ్రీను, సందీప్, సంపత్, నర్సయ్య, మల్లయ్య, శ్రీనివాస్, రవి తదితరులున్నారు.

## అన్నప్రాసన, అక్షరాభ్యాసం

గోదావరిఖని, ప్రభాతవార్త.



పోషణ మాసంలో భాగంగా రామగుండం కార్పొరేషన్ 34వ డివిజన్‌లోని అంగన్‌వాడీ కేం ద్రాలలో ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన, 3 సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ శిరీన్, కార్పొరేటర్ జంజర్ల మౌనిక మాట్లాడుతూ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని, ఆట పాట ద్వారా పిల్లలకు అంగన్‌వాడీల్లో విద్యా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కె.భాగ్యలక్ష్మి, బి.రాధ, ఎం.రమాదేవి, టి.సునీతా దేవి, ఆయాలు, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు. తల్లులతో హ్యాండ్ వాష్, ప్రతిజ్ఞ చేయించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో శనివారం జీవన్ సేవా గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద నేచురోపతి వైద్య శిబిరంలో 300 మందికి రక్త పరీక్షలు, ఫిజియోథెరపీ వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ నగునాత్ ఫిజియోథెరపీ డాక్టర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయుర్వేద మందుల దుకాణాన్ని ప్రారంభించారు. నిర్వహకులు బత్తుల అనిల్ కుమార్ తదితరులున్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గోదావరిఖని లక్ష్మీనగర్‌లో మండల అధ్యక్షులు కోదూరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరై సభ్యత్వాలను చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ బిజెపి పార్టీకి మనమంతా అండగా నిలవాలని కోరారు. మెరుగు హన్మంతు గౌడ్, సభ్యత్వ నమోదు ప్రముఖ్ క్యాతం వెంకట రమణ, మండల అధ్యక్షులు కోదూరి రమేష్, గుండబోయిన భూమన్న, బిజెపి నాయకులు రాజ్‌కుమార్ చారి, మెరుగు శ్రీనివాస్, ప్రవీణ్, గంధం అజయ్, గజ్జెల భాస్కర్, గంగరాజు, అవర్ణ, పద్మ తదితరులున్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** తెలంగాణ గాంధీ,స్వతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్‌కు తెలంగాణ గాంధీ స్వతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు తెలంగాణే శ్వాసగా తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసి 90 ఏళ్ల వయస్సులో జంతర్ మంతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది,అలాంటి ఎందరో త్యాగాలు తుదకు మనందరం పోరాడితేనే ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి,కౌన్సిలర్స్ కాదాసు నవీన్,గుర్రం రాము,అల్లే గంగాసాగర్,పద్మశాలిసేవా సంఘం అధ్యక్షకార్యదర్శులు సభ్యులు,పద్మశాలి కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.



## నాటుబాంబుల తయారీ పై కొరవడిన 'నిఘా'

**- నాటు బాంబులతో జంతువులకు ప్రాణహానీ**
**- వరుసగా మూడు ఘటనలు - పోలీసులకు సవాలుగా మారిన ఘటనలు**
**- పలువురిని అదుపులోకి తీసుకోని విచారణ**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** నాటు బాంబుల తయారీ పై పోలీసుల నిఘా కొరవడింది. వరుస ఘటనలతో పోలీసులకు సవాలుగా మారింది. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో నాటు బాంబు తిని గేదెకు తీవ్ర గాయాలపాలైనా సంఘటన విదితమే. కాగా కొంత కాలంగా కోనరావుపేట మండలం ధర్మారం, మరిమడ్ల, వట్టిమల్ల అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులను వేటాడేందుకు వేటగాళ్లను నాటు బాంబులను వినియోగిస్తున్నారు. అటవీ ప్రాంతంలోని పచ్చని బైల్లలో వీటిని వదిలి వేయడంతో మేతకు వచ్చే వన్యప్రాణులు వీటిని తినే సమయంలో ప్రమాదానికి గురికావడంతో, వేటగాళ్లు వాటిని సంహరించి, మాంసం ముద్దలుగా తయారు చేసి, పట్టణాల్లో విక్రయించి, సొమ్ము చేసుకుంటున్నారు. కాగా కొద్ది రోజులుగా క్రితం మరిమడ్ల గ్రామంలోని కొండం చెరువు దగ్గర నాటు బాంబు తిని తీవ్ర గాయాలపాలై మృతి చెందింగా, అదేవిధంగా వట్టిమల్లలో సైతం ఆవు నాటు బాంబు తిని చనిపోయిన ఘటనలు ఉన్నాయి. ఇలా కేకవలంలో మండలంలోనే మూడు ఘటనలు చోటుచేసుకోవడంతో పోలీసులు సవాలుగా తీసుకున్నారు. నాటు బాంబుల తయారీ పై నిఘా పెట్టినప్పటికి,వాటిని అరికట్టడంలో పూర్తిగా విఫలమైయ్యారు. అదేవిధంగా నాటు తుపాకులతో సైతం వన్యప్రాణులను వేటాడుతున్నారు. అందులో భాగంగా మర్తన్‌పేట, ధర్మారం, మల్కపేట, కోనరావుపేటలో నాటు తుపాకులు ఉన్నట్లు సమాచారం. అయితే కొంతకాలంగా ధర్మారం ప్రాంతంలో నాటు బాంబుల తయారు చేయడంతో పాటు వాటిని ఇతర ప్రాంతాలకు విక్రయిస్తున్నట్లు సమాచారం.అందులో భాగంగానే మరిమడ్ల,వట్టిమల్ల గ్రామాలతో పాటు పక్క జిల్లా అయిన నిజామాబాద్ జిల్లాకు విక్రయిస్తున్నట్లు సమాచారం. దీని పై పోలీసులు నిఘా ఏర్పాటు చేసినప్పటకి, వారి కళ్లు కప్పి నాటు బాంబుల తయారితోపాటు విక్రయిస్తున్నట్లు తెలిసింది. అయితే వనప్రాణుల సంహరించేందుకు తయారు చేసిన నాటు బాంబులు, గేదేలు, ఆవులు తిని మృతి చెందగా, అదే స్థానంలో పశుల కాపరి బాంబుల పైకాలు వేస్తే ఎంత ప్రమాదం జరుగుతుందో,ఉహించికుంటేనే భయం వేస్తుంది.నాటు బాంబుల కలకలం పై పోలీసులు సీరియస్‌గా తీసుకోని, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు పూర్తి విచారణ చేపట్టి, ధర్మారం గ్రామానికి చెందిన ముగ్గురు అనుమానిత వ్యక్తులతో పాటు సిరిసిల్ల అర్బన్ మండలం బోనాలకు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకోని విచారిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై చందుర్తి సీఐ వెంకటేశ్వర్లను వివరణ కోరగా, నాటు బాంబుల కలకలం పై పూర్తి దర్యాప్తు చేస్తున్నామని, పూర్తిస్థాయిలో నాటు బాంబుల తయారీని అరికట్టుతామని చెప్పారు.

## అన్ని శాఖల సమన్వయంతో గంజాయి నిర్మూలనకు కృషి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**
**- జిల్లా స్థాయి నార్కో సమన్వయ కమిటి సమిక్ష సమావేశం**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం అన్ని శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణ చేసిన విక్రయించిన సేవించిన చట్ట రీత్య నేరం అని కఠిన చర్యలు తప్పవని అన్నారు. మాదక ద్రవ్యాల అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లి దండ్రులపై ఉందని అన్నారు. వీటికి అలవాటు పడితే ఆర్థికంగా ఆరోగ్యపరంగా అనేక ఇబ్బందులు తప్పవని అన్నారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావల గురించి పరిజ్ఞానం కల్పించేందుకు మీడియా,సోషల్ మీడియా పాటు డిగ్రీ జూనియర్ కాలేజి,పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి స్కూల్ కాలేజిలలో మత్తు పదార్థాల నిర్ములనకు కమిటిలను కొనసాగిస్తూ విద్యార్థులు అన్ని రకాల మాదక ద్రవ్యాలకు దూరంగా



ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాలతో కలిగే నష్టలపై అవగాహన కల్పించేందుకు వ్యాస రచన పోటిలు,డిబేట్ నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో వేములవాడ అర్డీవో రాజేశ్వర్, పంచాక్షరి, డిఎఓ అఫ్జల్ బేగం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల చట్టంపై అవగాహన కల్గియుండాలి

**- ట్రాపిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలి**
**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** వాహనాల చట్టంపై అవగాహన కల్గియుండాలని ,ట్రాపిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా ఎస్పి అఖిల్ మమాజన్ సూచించారు.రోడ్ సెప్టి ఎడ్యుకేషన్ క్లాసెస్ పెజ్ 2 అవగాహన కార్యక్రమం శనివారం పంక్షన్ హాల్ జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ విద్యార్ధిని, విద్యార్థులు విద్యార్ధి దశ నుండి వాహనల చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు.అన్ని పాఠశాలలో రోడ్డు సేప్టి అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ ట్రాపిక్ రూల్స్‌పై అవగాహన





కల్గియుండాలని అన్నారు. రోడ్డు ప్రమాదలపై తల్లిదండ్రులకు ప్రజలకు తెలియజేసి వారిలో చైతన్యపర్చలని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ కృష్ణ, ఎస్ ఐ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**శానిటేషన్ చేసే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
**ఆదనపు కల్టెర్ గౌతమ్‌రెడ్డి**



**పెగడపల్లి- ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్ చేసే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని మద్దులపల్లి, రాజారాంపల్లి గ్రామాలలో శనివారం పారిశుద్ధ్య పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు తప ్పనిసరిగా మురుగు నీటి కాలువలను శుభ్రపరచి బ్లీచింగ పౌడర్ చల్లాలని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరించి డంపింగ్ యార్డులో వేయాలని సూచించారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి ట్యాంకులలో, బావులలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పలు సూచనలు చేశారు. శానిటేషన్ చేసే విషయంలో ఎలాంటి నిర్లక్ష్య వైఖరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, ఎంపివో మహేంధర్, ఆయా గ్రామాల కార్యదర్శులు, కారోబార్‌లు తదితరలు పాల్గొన్నారు.

## విద్యార్ధులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ - ఘనంగా వికాస్ డిగ్రీ కాలేజి ప్రెషర్స్‌డే వేడుకలు**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** విద్యార్దులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. వికాస్ డిగ్రీ,పిజి కాలేజి అధ్వర్యంలో ఫ్రేషర్స్ డు వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిధి జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ హజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టుదల ఏకగ్రతతో చదవాలని అన్నారు. విద్యార్ధులు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాయలని అన్నారు.డ్రగ్స్ బారిన పడకుండా పోలీస్ శాఖ ఎన్నో చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఎవరైన డ్రగ్స్‌కు అలవాటు పడినట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించినట్లయితే వారిని కాపాడుకోవచ్చని అన్నారు.సమాచారం అందించన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. అనతరం విద్యార్ధుల నృత్యాలను అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం గుగ్గిల జగన్‌గౌడ్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని ఆ దిశగా ముందుకు సాగాలి

**- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఉన్నత లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని ఆ దిశగా ముందుకు సాగాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని ట్రినిటి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో స్థానిక స్వరూప గార్డెన్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి పాల్గొని జ్యోతిప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైందని, విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. అందుకు ట్రినిటివిద్యా సంస్థ ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందిస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థుల ఆట పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఓదెలు, అనిల్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# విశేష్ సంపర్క్ అభియాన్

### బిజెపిలో భారీగా చేరికలు, సభ్యత్వ నమోదు

### ముఖ్యఅతిథిగా కేంద్ర సహాయక మంత్రి హాజరు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

విశేష్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎ.కన్వెన్షన్ హాల్‌లో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మతస్య కార, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మైనార్టీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జి కురియన్ హాజరయ్యారు. నగరంలోని యువతతో కలిసి సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా యువత భారీగా బిజెపిలో చేరారు. అనంతరం ఆయన సభ్యత్వ నమోదు గురించి మాట్లాడుతూ తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి 17 లక్షల పైగా ఓట్లు రాగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 36 లక్షలకు పైగా ఓట్లు వచ్చాయి. కావున తెలంగాణలో ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారని, కావున ప్రతి ఒక్కరూ బూత్‌స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి సభ్యత్వ నమోదు చేసి రానున్న కాలంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా అందరూ కృషి చేయాలని కోరారు.

కొత్తవారిని సభ్యులుగా చేర్చుకుని వారికి ఉపకారం చేశామనే భావన కలిగించకూడదని, దేశ ప్రయోజనాల కోసం వారు ముందుకు రావడం గర్వకారణమన్న భావన అందరిలో కలిగించాలని సూచించారు. ఈ సందర్భంగా గందెనవీన్ కేంద్ర సహాయ మంత్రికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు రాష్ట్ర సహ ప్రముఖ్ మాజీ శాసన సభ్యులు ధర్మారావు, వరంగల్ జిల్లా సభ్యత్వ ఇన్‌ఛార్జి పాపారావు, జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కుసుమ సతీష్, విశేష్ సంపర్క్ అభియాన్ ప్రముఖ్ రత్నం సతీష్, సంయుక్త మెర్చాల సభ్యత్వ ప్రముఖ్ వన్నాల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, సీనియర్ నాయకులు గందెనవీన్, ఎరుకల రఘునాధ రెడ్డి కనుకుంట్ల రంజిత్ పాల్గొన్నారు.





# రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలం బాట

**- పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారులం పొలం బాట కార్యక్రమాన్ని చేపడుతున్నామని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వంగిన పోల్స్‌ను, లూస్ లైన్‌లను సరి చేస్తున్నామని, మధ్య స్తంబాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పేసర్స్ పెడుతున్నామని తెలిపారు. మరింత మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, మోటార్లకు పెట్టుకున్న ఆటో స్టార్టర్లను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ అయితే వ్యవసాయదారులు వెంటనే 1912కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. రైతులు, వినియోగదారులు విద్యుత్ శాఖకు తెలపకుండా స్వయంగా కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలను కొల్పోతున్నారని, 24/7 అందుబాటులో ఉండే విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించి పనులు చేయించుకోవాలని కోరారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### మిల్స్ కాలనీ ఠాణా పరిధిలో అవగాహన కార్యక్రమం.. పోలీసు ఇన్స్‌పెక్టర్ పి.మల్లయ్య




**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

యువత రాబోయే రోజుల్లో మరింత అభ్యున్నతి సాధించాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వరంగల్ మిల్స్ కాలనీ ఠాణా ఇన్స్‌పెక్టర్ పి.మల్లయ్య యువతకు సూచించారు.. ఈ సందర్భంగా వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు మిల్స్ కాలనీ ఠాణా ప రిధిలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ యువతను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు పదార్థాలు వినియోగించినా, విక్రయించినా నేరమవుతుందని కావున ఇలాంటి చర్యలకు పాల్పడే వారి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. మత్తు పదార్థాలపై వ్యతిరేకంగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా మత్తు పదార్థాల నిర్మూలనకఉ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్‌ఐలు సురేష్, ఎఎస్‌ఐలు పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఇ-క్లీనిక్ సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**-నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు**

**-నాబార్డ్ అనుసంధానంతో ఇ క్లినిక్ సేవలు ప్రారంభం**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

ఎం స్వస్త్ ఇ-క్లీనిక్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. శనివారం



గంభీరావుపేట మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో టెస్కాబ్ ఆధ్వర్యంలో నాబార్డు అనుసంధానంతో ఏర్పాటు చేసిన ఇ-క్టీనిక్ కేంద్రాన్ని వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాల్గు జిల్లాలలో 16 ఇ-క్లీనిక్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొట్టమొదటి ఇ-క్లీనిక్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. సహకార సంఘ పరిధిలో ఏర్పాటు చేసిన ఇ-క్లీనిక్‌ను ప్రతీ ఒక్క సంఘ సభ్యులు, రైతులు ఇట్టి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ముందుగా రూ. 365లు రిజిస్ట్రేషన్ చేసుకొని ఐదుగురికి మించకుండా కుటుంబ సభ్యులకు దీని ద్వారా వైద్య సేవలు అందనున్నట్లు వెల్లడించారు. ఆడియో, వీడియో కాల్స్ ద్వారా వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాబార్డ్ రిటైర్డ్ అధికారి షరీప్, సంస్థ నిర్వాహకులు వైద్యులు శరత్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, సింగిల్ విండో కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు రామాంజగౌడ్‌లతో పాటు పలువురు డైరెక్టర్లు, సింగిల్ విండో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరి మృతి

**ఐనవోలు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

గొర్రెలను మేపుకుంటూ జీవనం సాగించిన ఓ యువకుడు మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన పిట్టల రాజు(26)తన కుటుంబం గత కొన్నెళ్ల క్రితం నెకొ ౦డ నుండి వచ్చి ఇక్కడే నివసిస్తున్నట్లు తెలిపారు.మృతుడు కూలీ పని చేసిమద్యం సేవించేవాడు అదే గ్రామానికి చెందిన ఓ ముస్లిం వ్యక్తి వద్ద గొర్రెల కాపరిగా పని చేస్తున్నట్లు తెలిపారు.రోజు మాదిరిగా మూడు క్రితం గొర్రెలను మేతకు తీసుకెళ్లి వచ్చిన అనంతరం గొర్రెల కొట్టంకు సమీపంలో ఆయన మద్యం సేవించడంతో గొంతు ఆరిపోయి మృతి చెందాడు.ఈ క్రమంలో చుట్టపక్కల వారికి దుర్వాసన వస్తుండడంతో చూసి పోలీసులకు సమాచారం అందించిన వెంటనే ఘటన స్దలానికి చేరుకుని శవపంచనామ నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.మృతుడి తండ్రి పిట్టల స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. 21=2





# నారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమానిపై కేసు నమోదు

**ఐనవోలు, ప్రభాతవార్త**

నారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని యాగుకొండ్లె రవి మోహన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ శనివారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పున్నేలు గ్రామ శివారులోని నారాయణ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని యాగుకొండ్లె రవి 2022-23 రబీ సంవత్సరంకుగాను 4,298.200 టన్నుల వరి ధాన్యం కేటాయింపు చేయగా 2,922.776 టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి పంపాల్సి ఉంది.అందులో 1345.535 టన్నుల బియ్యాన్ని మాత్రమే 15.05.2024లోపు ప్రభుత్వానికి పంపినట్లు ఎస్సై తెలిపారు.కాగా మిగత 1577.246 టన్నుల బియ్యాన్ని గడువు తేదీలోపు డెలివరీ చేయకపోగ మొత్తం 57,987 బస్తాల నిల్వ ఉండాలి కానీ7224 వరి బస్తాలు మాత్రమే ఉండి మిగత 50,763 బస్తాలను ప్రైవేట్ మార్కెట్లో విక్రయించుకున్నట్లు తెలిపారు.వి క్రయించుకున్న వరి బస్తాల విలువ రూ.7,12,40,546లు ఉన్నట్లు తెలిపారు.ఈ మేరకు సదరు వ్యక్తిపై తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై అధికారులు ఇచ్చిన ఫిరా ్యదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై తెలిపారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వేడుక

**కొత్తగూడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వేక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని మండల కేంద్రంలోని రాజన్ బాబు ఇంటి వద్ద పద్మశాలి సంఘం అధ్యక్షులు కుసుమ రాజంబాబు ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ వర్ధంతిని బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కుసుమ రాజన్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి గుల్లేపల్లి శ్రీనివాస్, కోశాధికారి దేవులపల్లి రాజు, కార్యవర్గ సభ్యులు మేరుగు శీను, సామల నాగరాజు, తుమ్మ చంద్రశేఖర్, అడ్డగట్ల నరేందర్, దేవులపల్లి రాజేశ్వర్ అదేవిధంగా మండల పద్మశాలి సంఘం మహిళా సంఘం నాయకులు కుసుమ రాజేశ్వరి, స్రవంతి, మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు వెల్దండ వేణు పాల్గొన్నారు.

# స్నేహితుల పరామర్శ,బియ్యం అందజేత

**నడికూడ, ప్రభాతవార్త:**

పరకాల మండల వెల్లంపల్లి గ్రామంలో ఇటీవల తాళ్ల మురళి తండ్రి తాళ్ల సాంబయ్య మృతి చెందగా మురళిని చిన్ననాటి స్నేహితులు శనివారం పరామర్శించారు.సాంబయ్య మృతి పట్ల వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తమ వంతు సాయంగా 50 కిలోల బియ్యం మురళికి అందజేయడం జరిగింది.సాయం అందజేసిన వారిలో బొమ్మ అశోక్,గాజ క్రిష్టంరాజు,నేతాని విజేందర్,అబ్బాడి రాజు,అనిశెట్టి రంజిత్,అబ్బాడి తిరుపతి,మహ్మద్ సైఫోద్దీన్ ఉన్నారు.

# పాలకులు హామీలను అమలు చేయాలి

**దంతాలపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను పాలకులు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.